నవతెలంగాణ
మహబూబ్‌నగర్
ఆదివారం | ఆగస్టు 25, 2024 | www.navatelangana.com

నీళ్ల బిందెలతో మహిళల నిరసన

- మంచినీళ్ల కోసం నానా తిప్పలు
- నాలుగు రోజులుగా ఆగిన నీటి సరఫరా



నవతెలంగాణ-తిమ్మాజిపేట

మండలంలోని చేగుంట గ్రామంలో ప్రజలు తాగునీటి ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే వారు కరువయ్యారని వాపోతున్నారు. గ్రామంలో గత నాలుగు రోజులుగా మంచినీరు సరఫరా నిలిచిపోవడంతో కాలి బిందెలతో మహిళలు నిరసన చేశారు. బోర్ల వద్దకు కాలి నడకతో వెళ్లి నీటిని పట్టుకుంటున్నట్లు తెలిపారు. నీటి ఎద్దడిని గమనించి కొందరు ప్రైవేటు వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారని తెలిపారు. జిల్లా అధికారులు స్పందించి తమ గ్రామంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

భూమాతపై రైతుల్లో చర్చ పెట్టి.. అమలు చేయాలి



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

భూమాత పోర్టల్‌పై రైతుల్లో చర్చ పెట్టాలని తెలంగాణ వ్యవ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ డిమాండ్ చేశారు.సానువరాం కలెక్టర్ రేట్ ప్రభుత్వం నిర్వహించిన నూతన రెవెన్యూ చట్టం పై జరిగిన చర్చ గోష్టిలో అయన పాల్గొని మాట్లాడారు కొత్తచెత్తం ధరణి పోర్టల్ మాదిరిగా ఉండకూడదని అన్నారు దర్ని పోర్టల్ లో వచ్చిన సమస్యలను భూమాత పోర్టల్ లో పరిష్కరించాలని తెలిపారు రుణమాఫీని పక్క దోవ పట్టించటానికి మంత్రులు, సీఎంలు, మాజీ సీఎంలు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అందరికీ రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రూ. 2లక్షలు రుణమాఫీ చేస్తే రూ.31,000 కోట్లు ఖర్చు అవుతుందని కాంగ్రెస్ నాయకులు చెప్పారని కడియాల మోహన్ అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలుఅమలు చేయాలని అన్నారు భూమాత పోర్టల్ అమలు పట్ల గ్రామ లో రెవిన్యూ అధికారులు గ్రామసభలు ఏర్పాటు చేసి హావగాహ కల్పించాలని అయన డిమాండ్ ఈ కార్యక్రమంలో అసంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి హన్మంతు నాయకులు దున్న ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

ఖైదీలకు ఆర్థిక సహాయం కోసమే సాధికార కమిటీ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

బెయిల్ పొంది స్యూరిటీ, సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించ లేని పేద ఖైదీలకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం జిల్లా స్థాయిలో" సాధికార కమిటీని" ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు . జైలు నుండి విడుదల అయ్యేందుకు బెయిలు పొందినప్పటికీ ఆర్థిక లేమి కారణంగా సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించలేని పేద ఖైదీలకు ఉద్దేశించి జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన సాధికారిక కమిటీ మొదటి సమావేశాన్ని శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ మందిరం లో నిర్వహించారు.ఈ కమిటీలో జిల్లా కలెక్టర్ అధ్యక్షులుగా ,జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, జిల్లా ఎస్పీ ,జిల్లా జైలు సూపరింటెండెంట్, సంబంధిత జైలు ఇన్‌చార్జి జడ్జిలు సభ్యులుగా ఉంటారని తెలిపారు.ఈ కమిటీ మొదటి సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొంత మంది పేద ఖైదీలు జైలు నుంచి విడుదల అయ్యేందుకు బెయిల్ పొందినప్పటికీ స్యూరిటీ,అదేవిధంగా సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించలేని కారణంగా ఆలస్యమవుతున్నదని, అలాంటి వారికి ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేకించి ఉత్తర్వులు జారీ చేసి జిల్లా, రాష్ట్రస్థాయిలో సాధికారత కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.తిరిగి ఈ నెల 30న కమిటీ సమావేశం కావాలని తీర్మానించింది. జిల్లా ఎస్పీడి .జానకి,జిల్లా లీగల్ సర్వీసెస్ అత్తారిటి సెక్రెటరీ ప్రిన్సిపల్ సీనియర్ జడ్జీడి.ఇందిర,జిల్లా జైలు సూపరింటెండెంట్ ఏ.వెంకటేశం తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు .ఫోటో 5

దేశాభివృద్ధిలో ఎస్ఐసీ తనవంతు భాగస్వామ్యం

నవతెలంగాణ- మహబూబ్ నగర్



దేశాభివృద్ధిలో ఎల్ఐసీ తనవంతు భాగస్వామ్యం అవుతున్నదని ఇన్సురెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ హైదరాబాద్ డివిజన్ నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎల్ఐసీ సమావేశ మందిరంలో శనివారం మహబూబ్ నగర్ బ్రాంచీ 58వ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అంతకుముందు యూనియన్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. ప్రపంచంలోనే ఎల్ఐసీ సంస్థ ఇన్సురెన్స్ రంగంలో అగ్రగామిగా ఉండి. పటిష్టంగా ఉందన్నారు. ఎల్ఐసీ లాభాల్లో ఉందన్నారు. రూ.52 లక్షల కోట్ల ఆస్తులు ఉన్నాయని, ప్రతి ఏడాదికి కేంద్ర ప్రభుత్వానికి రూ.2500 కోట్లు డివిడెండ్ ఇస్తున్నట్లు తెలిపారు. ఎల్ ఐ సీ షేర్స్ ను ఇప్పటికే 3.5శాతం స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ చేశారని, మరో 5 నుంచి 10 ఏళ్లలో 25 శాతం చేయడానికి ప్రయత్నిస్తున్నదని, దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తామని అన్నారు. ఎల్ఐసీకి 70 శాతం మార్కెట్ షేర్ ఉందన్నారు. ఉద్యోగులు, ఏజంట్లు, పాలసీదారుల వల్ల ఇది సాధ్యమైందన్నారు. ఎల్ ఐ సీ లో ఖాళీ గా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. సమావేశంలో హైదరాబాద్ డివిజన్ అధ్యక్షులు మద్దిలేటి, ఉపాధ్యక్షులు వి.రాజేశ్వర్, జోనల్ సంయుక్త కార్యదర్శి జి .తిరుపతయ్య, కోశాధికారి శ్రీనివాసన్, డివిజన్ కోశాధికారి యాదగిరిరావు పాల్గొన్నారు.

బాలానగర్ లో వరుస దొంగతనాలు

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో గత వారం రోజుల కిందట జాతీయ రహదారి ప్రక్కన సంత బజారులోబంగారు దుకాణంలో రెండు తులాల బంగారం గుర్తు తెలియని వ్యక్తులు దోచుకుపోయారు.ఎస్సై తిరుపాజి తెలిపిన వివరాల ప్రకారం బాలానగర్ మండల కేంద్రంలో రైల్వే స్టేషన్ సమీపంలో గల ఒకేసారి మూడు వైన్ షాప్ లో దోపిడీ కావడంతో బాలానగర్ ఎస్సై తిరుపాలజీ వేలిముద్రల నిపుణులు మహబూబ్‌నగర్ నుండి పిలిపించి విచారణ జరుపుతున్నారు. నిందితులు పైన రేకులు కర్తరించి లోపలికి దిగి దొంగతనం జరిగినట్లు సమాచారం. ఒకే దగ్గర మూడు వైన్స్ షాపుల్లో దొంగతనం కావడం ప్రజల్లో చర్చాంసనీయం మారింది. బాలానగర్ మండల కేంద్రంలో పరిశ్రమలు ఉన్నందున వివిధ రాష్ట్రాలకు చెందిన బీహార్, రాజస్థాన్, ఒరిస్సా, చతిస్గడ్ పలు ప్రాంతాలకు చెందిన కార్మికులు ఎక్కువగా ఉంటున్నారు స్థానికులు నాన్ లోకల్ గుడ్డు లేక పట్టలేక పోతున్నామని పలువురు అంటున్నారు.

28న కలెక్టరేట్ ముందు ధర్నా

నవ తెలంగాణ-మహబూబ్ నగర్



ఐకెపి, వీవోఏలకు కనీస వేతనాలు అమలు చేయాలని ఈనెల 28న కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నాలను జయ ప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్య క్షులు రాజమూర్, కోశాధికారి సుమ లత కోరారు. శనివారం తెలంగాణ ఐకెపి, వీవోఏ లా జిల్లా విస్తృత సమావేశం వశ్య బేగం అధ్యక్షతన సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు రాజకుమార్, రాష్ట్ర కోశాధికారి సుమలత, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి హాజరై ప్రసంగిస్తూ ఐకెపి వివో ఏ లకు కనీస వేతనం 26,000 అమలుపరచాలని. గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ ,గ్రాటిటీ,పెన్షన్ అమలుపరచాలని.సీసీల,ఏపీఎంల వేధింపులను ఆపాలన్నారు.,మిడ్జిల్ మండలంలో జరిగిన అవినీతి, అక్రమాలను తక్షణ మే విచారించి, ఏపీఎంలపై చర్య తీసుకోవాలనివారు జిల్లా కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు.ఉద్యోగ భద్రత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందులో జిల్లా కార్యదర్శి రమేష్, కోశాధికారి కృష్ణ, ధర్మానాయక్ ,రమా దేవి ,అలివేలు, శ్రీలత, మంజుల ,గోవిందు, రమ్య తదితరులు పాల్గొన్నారు

బొటానికల్ గార్డెన్ ను సందర్శన

నవతెలంగాణ- జడ్చర్ల

బొటానికల్ గార్డెన్ ను ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు సందర్శించారు. స్థానిక డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాలలో తెలంగాణ బొటానికల్ గార్డెన్ ని అనుబంధంగా ఉన్న జీవవైవిధ్య పరిశోధనా, విద్యాకేంద్రం ను తెలంగాణ రాష్ట్ర అటవీ అకాడెమీ లో శిక్షణ పొందుతున్న 35 మంది బీట్ ఆఫీసర్లు సందర్శించారు. వీరిని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. సుకన్య వృక్షశాస్త్ర విభాగాధిపతి డా. నర్మద లు పర్యావరణ హిత బొకేతో స్వాగతం పలికారు. గార్డెన్ లోని వివిధ భాగాలను విద్యార్థి రాహుల్ చూపించి వివరించారు. బయోడైవర్సిటీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ సెంటర్ లో ఉన్న పాములను, అక్కడ భద్రపరచిన అతిపెద్ద పాము కుబుసాన్ని గురించి తెలుసుకున్నారు. అదేవిధంగా అంతర్జాతీయ గుర్తింపు పొందిన తెలంగాణ రాష్ట్ర హెర్బేరియం ను సందర్శించారు. అనంతరం శిక్షణా అధికారులు మాట్లాడుతూ తెలంగాణ బొటానికల్ గార్డెన్ ను సందర్శించడం ఆనందంగా ఉందన్నారు. గార్డెన్ అభివృద్ధి చేసిన తీరు ఆకర్షించిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి రాహుల్, వాలంటీర్లు అనసూయ, అఖిల పాల్గొన్నారు.



పొంగి పొర్లుతున్న నదులు...
ఎండిపోతున్న చెరువులు

- చెరువులు నిండే వర్షాలు లేక అడుగంటిన పెద్ద చెరువులు
- ఈసారి మత్స్య కారులకు గడ్డు పరిస్థితి
- రబీ సాగు ప్రశ్నార్థకమే
- శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద
- కుడి..ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో కొనసాగుతోన్న విద్యుత్ ఉత్పత్తి

ఒకవైపు కృష్ణ తుంగభద్ర భీమా నదులు పొర్లిపోతుంటే మరోవైపు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా లో చెరువులన్నీ అడుగంటి పోతున్నాయి. చెరువులు నిండే స్థాయిలో వర్షాలు లేకపోవడం వల్ల ఈసారి చెరువులన్నీ వెలవెలబోతున్నాయి. పెద్ద చెరువులు నిండకపోవడంతో రబీసాగు ప్రశ్నార్థకంగా మారనున్నది. ముఖ్యంగా చెరువులలో నీళ్లు లేకపోవడంతో చేప పిల్లలను వదిలే పరిస్థితులు కనబడటం లేదు. చేపలను వదలక పోతే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని సుమారు రెండున్నర లక్షల మంది చేపల వృత్తిదారులు ఉపాధి కోరవడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కృష్ణ తుంగభద్ర భీమా నదులు పొంగిపొర్లిపోతున్నాయి. పది రోజుల క్రితం శ్రీశైలం రిజర్వాయర్ లోకి ఒక్కో రోజు ఆరు లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరింది. ఇలా 15 రోజులపాటు వరదలు రావడంతో శ్రీశైలం ప్రాజెక్టు 12 గేట్లను ఎత్తి కిందికి నీటిని వదిలారు. ఇప్పుడు మరోసారి వరదలు వస్తున్నాయి. జూరాల ఇప్పటికే 16 గేత ద్వారా నీటిని వదులుతున్నారు. శ్రీశైలం గేట్లను ఎత్తి నీటిని వదిలే అవకాశాలు ఉన్నాయి.కృష్ణా బేసిన్ ఎగువ పరీవాహకంలో వర్షాలతో శ్రీశైలం ప్రాజెక్టుకు వరదనీరు పెరిగింది. శ్రీశైలం జలాశయానికి భారీగా వరద వచ్చి చేరుతోంది. ఎగువన ఉన్న సుంకేసుల బ్యారేజీకి భారీగా వరద వస్తుండగా.. అంతేస్థాయిలో శ్రీశైలానికి వదులుతున్నారు. రెండు వైపులా జలవిద్యుత్తు ఉత్పాదనతో శ్రీశైలం నుంచి 69,132 క్యూసెక్కులను నాగార్జున సాగర్‌కు వదిలేస్తున్నారు. శ్రీశైలం జలాశయం ఘాట్‌రోడ్డులో ఇటీవల కురిసిన భారీ వర్షానికి కొండచరియలు విరిగిపడిన సంగతి తెలిసిందే.శ్రీశైలం





జలాశయానికి 1,37,849 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతుండగా..ఔట్ ఫ్లో 69,132 క్యూసెక్కులుగా ఉంది.పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 884.20 అడుగుల మేర నీటిమట్టం ఉంది.పూర్తిస్థాయి నీటి నిల్వ 215.8070 టీఎంసీలుగా.. ప్రస్తుతం 210.9946 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. కుడి,ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. వరద ఇలాగే కొనసాగితే శ్రీశైలం జలాశయ గేట్లు మరోసారి ఎత్తే అవకాశముంది.మళ్లీ శ్రీశైలం గేట్లు ఎప్పుడు ఎత్తుతారోనని పర్యాటక ప్రేమికులు ఎదురుచూస్తున్నారు.. ఇక మహబూబ్‌నగర్‌కు తాగు సాగునీరు అందించే ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద కొనసాగుతుంది. 90 వేల క్యూసెక్కుల వరద జలాలను విద్యుత్తు ఉత్పత్తి కోసం వాడుతున్నారు. 16 గేట్ల ద్వారా 35 వేల క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నారు. ఆల్మట్టిలోకి 43 వేల క్యూసెక్కులు నారాయణపూర్ లోకి 30 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. వరద ఇలాగే కొనసాగితే 24 గంటల్లోగా శ్రీశైలం గేట్ల మరోసారి ఎత్తే అవకాశాలు ఉన్నాయని ప్రాజెక్ట్ అధికారులు తెలియ జేస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 6645 చెరువులు ఉన్నాయి. మహబూబ్‌నగర్‌లో 2271 నాగర్‌కర్నూల్‌లో 1739, వనపర్తిలో1665 ,నారాయణపేటలో 542, గద్వాలలో 412 చెరువులు ఉన్నాయి. కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి సమీపాన ఉండే 15 చెరువులు తప్ప మిగతా చెరువులన్నీ నీళ్ల లేక వెలవెలబోతున్నాయి.ఈ చెరువులను నిండితే మూడు లక్షల ఎకరాలకు సాగునీటి అందుతుంది. ప్రధానంగా రెండున్నర లక్షల మత్స్య కార్మికుల కుటుంబాలకు ఉపాధి లభిస్తుంది.

ఆశించిన స్థాయిలో వరదలు లేకపోవడం వల్ల చెరువులు నిండక రవితో పాటు ఖరీఫ్ పైన తీవ్ర ప్రభావపడే అవకాశాలు ఉన్నాయని రైతు సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. వనపర్తి జిల్లాలో ఉండే సప్త సముద్రాలు నాగర్‌కర్నూల్ జిల్లాలో నంది వడ్డేమాన్ కేసరి సముద్రం వంటి పెద్ద చెరువులు తప్ప మిగతా ఏ చెరువుల్లోనూ వరద రాలేదు. లింకు కాలువలు తవ్వి చెరువులను నింపాలని రైతు సంఘాలు కోరుతున్నారు. బాగా వర్షాలు కురిసే సమయం దాటిపోతుంది. ఇకనుంచి వరదలు రావడం తక్కువే. అందుకే ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని చెరువులునింపే ప్రయత్నం చేయాలని వారు కోరుతున్నారు.

లిఫ్ట్ ద్వారా చెరువులకు నీటిని మళ్ళించాలి

శ్రీశైలం జూరాల ప్రాజెక్టుకు లో నీళు పుష్కలంగా ఉన్నాయి.నీటిని లిఫ్ట్ చేసి రిజర్వాయర్లను నింపాలి. ఆలస్యం చేస్తే నీరు దిగువకు వెళ్లిన తర్వాత రబి పై తీవ్ర ప్రభావం పై అవకాశాలున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చిన్న పెద్ద చెరువులతోపాటు రిజర్వాయర్లను నింపి సాగునీటి సమస్య లేకుండా చూడాలని కోరుతున్నాం.

చెరువులు నుండే అవకాశం ఉంది

వర్షాలు వచ్చి చెరువులు నిండే సమయం దాటిపోలేదు. ఇంకా రెండు నెలల సమయం ఉంది. వాతావరణ పరిస్థితులు చూస్తే వరదలు వచ్చి చెరువులు నిండి అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.వర్షాలు కురిసి చెరువులు నిండితే రబీ సాగు బాగే పెరిగే అవకాశాలున్నాయి. రైతులు కాలానుగుణంగా ఖరీఫ్ రబీ సాగు చేసుకుని అధిక దిగుబడులు పొందాలి.

చంద్రశేఖర్ డీఏఓ. నాగర్ కర్నూల్

అందరి సలహాలు మేరకే కొత్త రెవెన్యూ చట్టం రూపకల్పన : కలెక్టర్

నవతెలంగాణ -మహబూబ్ నగర్

2020 రెవెన్యూ చట్టం (ఆర్ఓఆర్) లో ఉన్న లోపాలను సవరించి రైతులకు మేలైన చట్టాన్ని తీసుకురావాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నూతన రెవెన్యూ చట్టం (రైట్స్ ఆఫ్ రికార్డ్స్) -2024 ముసాయిదా పై అన్ని జిల్లాలలో బహిరంగ చర్చ ఏర్పాటు చేసి అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలను సేకరిస్తున్నదని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. ఇందులో భాగంగా ముసాయిదా చట్టాన్ని ప్రజలకు వెబ్సైట్లో అందుబాటులో ఉంచడం జరిగిందని, సిసిఎల్ఏ వెబ్సైట్లో సైతం ఇది ఉందని తెలిపారు. శనివారం నూతన ప్రతిపాదిత రెవెన్యూ చట్టం-2024 ముసాయిదా పై మహబూబ్ నగర్ జిల్లా సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన సదస్సు, చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన రెవిన్యూ చట్టం 2024 ముసాయిదా పై సలహాలు ,సూచనలను తీసుకోవడం జరుగుతున్నదని ,చట్టంలో ఎలాంటి అంశాలు పొందుపరిస్తే బాగుం



టుందో తెలియజేయాలని కోరారు. వీటన్నింటినీ క్రోడీకరించి ప్రభుత్వానికి పంపించడం జరుగు తుందని తెలిపారు .అలాగే క్షేత్రస్థాయిలో ఈ చట్టాన్ని అమలు చేయడంలో ఎలాంటి లోపాలు లేకుండా గ్రామస్థాయిలో ఎలాంటి యంత్రంగం అవసరమో తెలిపిన సలహాలు, సూచనలన్నింటిని ప్రభుత్వానికి నివేదించనున్నట్లు ఆమె తెలిపారు. అంతకుముందు రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు ప్రతిపాదిత నూతన రెవెన్యూ చట్టం -2024 లో పొందుపరిచిన సెక్షన్లు, ఉప సెక్షన్లు, క్లాజుల ను వివరంగా సమావేశానికి హాజరైన వారికి తెలిపారు. ఈ చర్చలో పలువురు విశ్రాంత రెవెన్యూ ఉద్యోగులు ,ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులు, పౌర సంఘాల ప్రతినిధులు, భూమితో సంబంధం ఉన్న ఎన్జీవోలు,మేధావులు, వారి వారి సలహాలు, సూచ నలించారు.విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ బాలయ్య మాట్లాడుతూ కొత్త చట్టంలో భూ సమస్యల పరిష్కారం తహసిల్దార్ పరిధిలోనే జరగాలి. అన్ని అంశాలకు ఆధార్ ను లింక్ చేయాలి .1989 ఆర్ ఓ ఆర్ చట్టం ప్రకారం కొత్త చట్టంలో పొందుపరిస్తే బాగుంటుందన్నారు. ఆటోమేటిక్ మ్యుటేషన్ విధానం ఉండాలని, .రికార్డు చేసే అథారిటీ తహసీల్దార్ కి ఇవ్వాలన్నారు. విశ్రాంతొ రెవెన్యూ ఉద్యోగి ఈ. ప్రభాకర్ విశ్రాంత తహసీ ల్దార్- అనంతరెడ్డి,వీఆర్ఎన్జీవో నాగేంద్ర స్వామి, తహసీల్దార్ రాజగోపాల్, నాణ్యనాయక్ తహసిల్దార్, పళ్ళు పలువురు తహసీల్దార్లు సలహాలు సూచనలు చేశారు. సంస్థల ఆదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, అధికారులు పాల్గొన్నారు.

తప్పు వార్త రాసిన రిపోర్టర్ పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ- మహమ్మదాబాద్



అంగన్వాడి టీచర్ పై కావాలని తప్పుడు వార్త రాసిన విలేకరి పైచర్యలు తీసుకోవాలని, మహమ్మదాబాద్ మండల అంగన్వాడీ టీచర్లు శనివారం తహసిల్దార్ తిరుపతయ్యకు వినతి పత్రం అంద జేశారు. మండల కేంద్రంలో నెంబర్. 1అంగన్వాడీ టీచర్‌గా విధులు నిర్వహి స్తున్న టీచర్...తన పై అధికారి అయిన సూపర్వైజర్.. పర్మిషన్ తో బుధ వారం 2 గంటలు సొంత పనిమీద పర్మిషన్ తీసుకొని మళ్లీ విధులకు హాజరైనది.ఆ సమయంలో విలేకరి అంగన్వాడీ సెంటర్ కు వచ్చినా... సాదురు విలేకరి అంగన్వాడీ స్కూల్లో టీచర్ రాకపోవడంతో,సూపర్వైజర్ కు ఫోన్ చేయగా ఆమె ...అక్కడ పని చేస్తున్న అంగన్వాడీ టీచర్ 2గంటల పర్మిషన్ తీసుకొని వెళ్ళింది.విలేకరికి చెప్పారు. విలేకరి అవేవీ పట్టించు కోకుండా వార్త రాశాడు. దీనితో మహిళలను అవ మాన పరిచినట్లు వార్త రాసిన విలేకరిపై చర్య తీసుకోవాలని తహసీల్దార్ కు వినతిపత్రం అంద జేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాములుకు రాష్టస్థాయి నామినేటెడ్ పదవి ఇవ్వాలి

నవతెలంగాణ- మిడ్జిల్

ఎన్నో సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కోసం కష్ట పడుతున్న మహ్మదాబాద్ మండలం ఇ రాములు కు రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ పదవి ఇవ్వాలని మహబూబ్ నగర్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి నర్సిహులు, తాలూకా నాయకులు ఎర్ర ఆనంద్, కల్వకుర్తి మాజీ ఎంపిటిసి రామ్ పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ సమాచార కో ఆర్డినేటర్ శ్రీనివాసులు, జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు అరేళ్ళ యాదయ్య లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ పీసీసీ అధ్యక్షులు మల్లు అనంతరాములు కు అత్యంత సన్నిహితులు, ప్రస్తుత నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర లో ముఖ్య భూమిక పోషించి పరిగి నియోజకవర్గం ప్రజలతో ఎంతో సన్నితంగా ఉంటు ప్రజల కోసం పనిచేసే నాయకుడని కొనియాడారు. అంబేద్కర్ వాది, ప్రస్తుతం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో న్యాయవాదిగా ప్రజలకు సేవలు అందిస్తున్నారని వారు తెలిపారు. గతం లో పరిగి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గా పనిచేశారు. 1986 నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఎన్నికల్లో కృషి చేస్తున్న రాములుకు రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ పదవి ఇవ్వాలని రాష్ట ప్రభుత్వాన్ని వారు కోరారు. పార్టీ బలోపేతానికి పనిచేస్తున్న నాయకులను ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ గుర్తించాలని వారు కోరారు.

మున్సిపల్ కార్మికులకు మద్దతీవ్వండి. సీఐటీయూ

నవతెలంగాణ- జడ్చర్ల

మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం మద్దతు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య అన్నారు. జడ్చర్ల మున్సిపల్ కార్మికులు స్థానిక సమస్యల కోసమై శనివారం సిగ్నల్ గడ్డ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహం దగ్గర నిరసన చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకుల వెంకటేష్, పట్టణ కమిటీ అధ్యక్షుడు మహేష్, మాట్లాడుతూ నేటికీ 20 రోజులు జడ్చర్ల శానిటేషన్ మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన సమస్యలు డిమాండ్లు పరిష్కరించాలన్నారు. ఈనెల 5 నుండి దశలవారీగా కార్యక్రమాలు చేస్తున్న కూడా, జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ కార్మికులను పట్టించుకోకుండా తప్పుడు సూచనలు చేస్తూన్నారని ఆరోపించారు. కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, అన్నారు, పట్టణ కమిటీ ఉపాధ్యక్షుడు కోశాధికారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ,



దేవమ్మఅంజమ్మ, కేశవులు, విజయకుమార్, కృష్ణ లు మాట్లాడుతూ మా కుటుంబాల పోషణకోసం మేము ఊరు లో ఉన్నటువంటి మురికి మొత్తాన్ని తొలగిస్తూ, వీధి వీధినా ప్రజలకు సేవలు చేస్తూ జీవనం గడుపుతున్నామని తెలిపారు.రాష్ట్ర,జిల్లా నాయకులు చర్చల కోసం ఎవరు రావద్దని ఆయన కమిషనర్ మొండిగా వ్యవహరిస్తునాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాకు హక్కులు ఉన్నాయని మేము మనుషులమేనని అన్నారు. కార్యక్ర మంలో, కార్మికులు, నాగేష్ గౌడ్ విద్యాసాగర్,యాదయ్య, కేశవులు శ్రీను,వినోద్ మహిళలు,లక్ష్మమ్మ కలమ్మ కేశవులు, యాదమ్మ కార్మికులందరూ పాల్గొన్నారు

'ఆస్పత్రి కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించకపోతే సమ్మె తప్పదు'



నవతెలంగాణ- జడ్చర్ల

ఆస్పత్రి కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించకపోతే సమ్మె తప్పదు.పి.సురేష్, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూని యన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్య దర్శి. ఏఐటీయూసీ ఆధ్వర్యం లో ఆస్పత్రి ఎదుట నిరసన చేశారు.జడ్చర్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న శాని టేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు చెల్లించాల్సిన నాలుగు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూసి ఆధ్వర్యంలో ఆస్పత్రి ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ కె.చంద్రకళ కి వినతి పత్రం అందజేశారు. ముందుగా ఏరియా ఆస్పత్రికి సూపరింటెండెంట్ గా బదిలీపై వచ్చిన డాక్టర్ కే చంద్రకళ కి ఏఐటీ యూసీ నాయ కులు పి.సురేష్, బాగి కృష్ణ యాదవ్ నేతృ త్వంలో పారిశుద్ధ్య కార్మికులు శాలువతో సత్కరించారు. నిరసనలో పి.సురేష్ మాట్లా డుతూ ఏజెన్సీల కాంట్రా క్టర్లు కార్మికులకు వేతనాలు చెల్లింపుల్లో తీవ్రమైన అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికీ కార్మికులకి దాదాపు 5 నెలలుగా వేతనాలు పెండింగ్ ఉంచా రని, ఇలా నెలల తరబడి వేతనాలు చెల్లించ కపోతే కార్మికుల జీవనం ఎలా గడుస్తుం దన్నారు. వైద్యరంగంలో పనిచేస్తున్న సిబ్బందికి ప్రతినెల వేతనాలు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నేత భాగి కృష్ణ యాదవ్, ఆస్పత్రి కార్మికులు నాగరాజు కే.నరసింహ, నవీన్ వినయ్ మల్లేష్ విజయలక్ష్మి, మన్నెమ్మ, భార్గవి, పద్మ అలివేల చెన్నమ్మ నీరజ మంగమ్మ, సత్తెమ్మ, శివలీల, పాల్గొన్నారు.

మౌంట్ బాసిల్ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు

- కనువిందు చేసిన విద్యార్థుల నృత్యాలు





నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మౌంట్ బేసిల్ పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరిపారు. ఈ వేడుకలో పాఠశాల చిన్నారులు కృష్ణుడు, రాధ మరియు గోపికల వేషధారణలో అందరినీ అలరించారు. చిన్నారుల నృత్యాలలో భారత గ్రామీణ ప్రాంత ప్రజల ఆచార వ్యవహారాలు కనిపించాయి. చిన్నారులు తమ ఆటపాటల ద్వారా చేస్తున్న వృత్యాలు విద్యార్థుల ఐక్యమత్యంతో పాటు దేశభక్తిని పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆటపాటలతో శ్రీకృష్ణుడి లీలాగానాలతో ఉట్టి కొట్టి బాల బాలికలను ఆనందింప జేశారు. పాఠశాలలో విద్య అభ్యసించడంతోపాటు సంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటే విద్యార్థుల విజ్ఞానం పెరగడమే కాక చదువులో రాణించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ద బడుతారని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే ఈడ్చిదిద్ద పడుతుందన్న మాటను సుసాధ్యం చేస్తూ ఇంగ్లీష్ పట్టణం సైన్సు తోపాటు అన్ని పాఠ్యాంశాలపై పట్టు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దేందుకే మౌంట్ బాసిల్ స్కూల్ ఏర్పాటు చేశామని ఆయనఈ సందర్భంగా పేర్కొన్నారు. పాఠశాల చైర్మన్ చంద్రకళ వెంకటయ్య గారు, డైరెక్టర్లు సుశాంత్ కృష్ణ, శిరీష ప్రవీణ్, పూజిత మోహన్ రెడ్డి గార్లు జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.సోమశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ కే. సౌమ్య ,అధ్యాపక బృందం పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL DISTRICT JUDGE AT : MAHABUBNAGAR
U/R.A.S.in I.A.NO. 1620 of 2023

Between:
Gorre Thirupathaiah and others ...Petitioner/Appellants
And
G.Dikshith & Another(U/G of mother G.Madhavi) ...Respondent/Respondents

NOTICE

To
1.G.Dikshith s/o G.Thirupathaiah, minor
2.Varshith s/o G.Thirupathaiah minor U/G of mother G.Madhavi w/o Thirupathaiah,age 35 yrs Occ: Agril.r/o Keshampet vg & madnal,Mahabubnagar dist. ...Respondents/Respondents

The above named petitioner filed Delay petition in appeal against you and the same has been posted on 2-9-2024 for your appearance,if you failed appear before the above court on 2-9-2024 at 10-30 A.M.the case will be decided on exparty.

(BY ORDER OF THE COURT)
V.VEERA BRAHMA CHARY
B.Sc.,B.L.,
Advocate
Mahabubnagar-509001.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
ఆదివారం ఆగస్టు 25, 2024 www.navatelangana.com

ఆర్థికసాయం అందజేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-వనపర్తి

వనపర్తి పట్టణంలోని మజీద్ రోడ్డులోగల రామాంజనేయ కిరాణం దుకాణం విద్యాదాఘాతంతో దహనం కాగా కిరాణా సామాన్లు, ఫర్నిచర్ కాలి బూడిదయ్యాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం షాపును సందర్శించి బాధితుడికి ఆర్థిక సహాయం అందజేశారు. దాదాపు రూ.20 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు కృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధితుడు కృష్ణను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని వర్తక సంఘం అధ్యక్షుడు పాలాది సుమన్ ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, కూరగాయల రవి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలి బూడిదైన కిరాణం షాపు యజమాని నిరుపేద వ్యక్తి అని అతనికి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం ఇప్పించి ఆదుకోవాలని ఎమ్మెల్యేను కోరారు.

అంబేద్కర్ జీవితం 'కృషి' పుస్తకావిష్కరణ

నవతెలంగాణ -వనపర్తి రూరల్



వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ లోని నవతెలంగాణ బుక్‌హౌజ్‌లో శనివారం నవతెలంగాణ మాజీ ఎడిటర్, సుందరయ్య విజ్ఞాన కేంద్ర ట్రస్ట్ చైర్మన్ వినయ్ కుమార్ అంబేద్కర్ జీవితం కృషి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం నేటికీ మన ప్రభుత్వాలు పాటిస్తున్నాయని, రాజ్యాంగం ద్వారా ఎంతోమంది బీదవారికి చదువు, ఉద్యోగాల్లో మంచి అవకాశాలు లభించాయన్నారు. అంబేద్కర్ జీవితంలోని ముఖ్యమైన సంఘటనలు ఈ పుస్తకంలో ముద్రించ బడ్డాయని, అందరూ చదివి ఆయన మార్గంలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ. జబ్బార్, బుక్‌హౌజ్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ రికవరీ యాక్ట్‌పై అవగాహన ఉండాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ -వనపర్తి రూరల్



మాట్లాడుతున్న కలెక్టర్ సురభి

రెవెన్యూ రికవరీ యాక్ట్‌పై పూర్తి అవగాహన ఉండాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి తహసీల్దార్లను ఆదేశించారు, శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో తాసీల్దారులకు రెవెన్యూ రికవరీ యాక్ట్ స్పెషల్ సమ్మరీ రివిజన్‌పై నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మట్లాడుతూ ప్రభుత్వానికి చెల్లించాల్సిన మొత్తాన్ని ఎవరైనా సకాలంలో చెల్లించిన పక్షంలో రెవెన్యూ రికవరీ యాక్ట్ ద్వారా సదరు వ్యక్తి నుండి రికవరీ చేసే బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందన్నారు ఈ ఆక్టివ్ ప్రకారం మొదటగా మొండి బకాయిల ఉన్న వ్యక్తికి ఫారం 1 ద్వారా నోటీసు జారీ చేయాలని అయినా చెల్లించని పక్షంలో ఫారం 2 జారీచేసి నోటీసు అనంతరం సదరు వ్యక్తి చిరాస్తిని జప్తు చేసుకోవాల న్నారు. అనంతరం చెల్లించి తన చరాస్తిని తీసుకు వెళ్లని పక్షంలో ఫారం త్రీ జారీ చేసి చరాస్తిని వేలం వేసి ప్రభుత్వానికి రావలసిన మొత్తాన్ని రాబటుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. స్పెషల్ సమ్మరీ రివిజన్‌పై మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల మార్పులు చేర్పులు, కొత్త ఓటర్ల వివరాలు సేకరించాలని అదేవిధంగా రికార్డులు సరిగా నిర్వహించాల్సి ఉంటుందని సూచించారు. జనవరి 1 2008 కంటే ముందు జన్మించిన వారందరినీ కొత్త ఎలెక్టర్ల జాబితాలో చేర్చేందుకు ఫారం 6 ఇచ్చే విధంగా బి ఎల్ వో లకు సూచనలు ఇవ్వాలన్నారు. స్పెషల్ సమ్మరీ డివిజన్లో కొత్త పోలింగ్ స్టేషన్లో ప్రతిపాదనలు, రేషనలైజేషన్ ప్రతిపాదనలు చేయాలన్నారు. మండల స్థాయిలో ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి స్పెషల్ సమ్మరీ రివిజన్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం. నగేష్, ఆర్డీవో పద్మావతి, తాసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్ యజమాని ఇంటి సామగ్రి జప్తు



ఇంట్లోని సామగ్రిని స్వాధీనం చేసుకుంటున్న అధికారులు

నవతెలంగాణ-పెబ్బేరు

ప్రభుత్వానికి మూడున్నర కోట్లకు పైగా బకాయిపడ్డ రైస్‌మిల్ యజమాని ఇంటి సామగ్రిని శనివారం జప్తు చేసినట్లు తాసీల్దార్ లక్ష్మి తెలిపారు. ఆమె వివరాల మేరకు పెబ్బేరు మండల పరిధిలోని రంగాపూర్‌లో ఉన్న శివసాయి ఇండస్ట్రీస్ రైస్‌మిల్ యజమాని విజయ 2021-22 ఖరీఫ్ సీజన్, 2021-22 రబీ సీజన్లకు సంబంధించి ప్రభుత్వానికి రూ.3,57,22,693 బాకీ ఉన్నారని ప్రభుత్వం రెండుసార్లు నోటీసులు పంపించినా బకాయిలు చెల్లించకపోవడంతో రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం శనివారం జనంపల్లిలోని వారి ఇంట్లోని సామాగ్రిని జప్తు చేసినట్లు తాసిల్దార్ తెలిపారు. అధికారులు రైస్ మిల్ యజమాని ఇంటికి వెళ్ళగా వారు ఇంటికి తాళాలు వేసుకుని అధికారులను తీవ్ర ఇబ్బందులు పెట్టారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంట్లోనే సామాగ్రిని జప్తు చేసినట్లు తాసిల్దార్ తెలిపారు.. కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, నయాబ్ తాసిల్దార్ లక్ష్మీకాంత్, రెవెన్యూ, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ చైర్మన్‌కు సన్మానం




డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ -పెబ్బేరు

డీసీసీబీ చైర్మన్‌గా ఎన్నికైన మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డిని శనివారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆధ్వర్యంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు అభినందించి ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా వారు జిల్లాలోని సహకార సంఘాలను బలోపేతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని విష్ణువర్ధన్ రెడ్డిని కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, తోమాలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్‌గౌడ్, నరసింహ నాయుడు, ఎన్.గోవింద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ మొక్కలు పంపిణీ



మొక్కలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ అక్కమ్మ

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు పురపాలక కేంద్రంలో శనివారం వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 2వ వార్డులో కౌన్సిలర్ అక్కమ్మ ఆధ్వర్యంలో వార్డు ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటి ఎదుట మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో కాలనీ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, రఘునందన్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి, దయాకర్ రెడ్డి, కౌన్సిలర్ మంద అక్కమ్మ మహిళ మనులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం విజయవంతం

నవతెలంగాణ-పెబ్బేరు

నేషనల్ ఆయుష్ మిషన్ కింద ప్రభుత్వ హోమియో అస్పత్రి ఆధ్వర్యం లో మండలంలోని రామాపూర్ గ్రా మంలో శనివారం నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైనట్లు వైద్యాధి కారి జీ.వసుందర తెలిపారు. శిబిరం లో వైద్యులు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించడంతో పాటు దాదాపు 95 మందికి కీళ్ల వ్యాధులు, చర్మ రోగాలు, నడుము నొప్పి, మలబద్ధకం, మెడ నొప్పులు తదితర పరీక్షలు నిర్వహించి హోమియో మందులు ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్టులు జి.గోపాల్ గౌడ్, పి.సురేందర్, ఏఎన్ఎం వెంకటమ్మ, రాములు, ఆశ నసీన్ బేగం తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తతే.. రక్ష



వర్షాకాలం వచ్చిందంటే మలేరియా, చికున్‌గున్యా, డెంగీ వంటి వ్యాధులు విజృంభి స్తుంటాయి.. అవి ప్రబలితే పల్లెలు, పట్టణాలు అని తేడా లేకుండా జనం మంచాన బారిన పడుతుంటారు.. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు పాటిస్తేనే సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

- విజృంభిస్తున్న విషజ్వరాలు
- నివారణకు అధికారుల చర్యలు
- దోమలు వృద్ధి చెందకుండా ప్రజలకు అవగాహన
- పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

: మండల వైద్యాధికారి రాజశేఖర్





రోడ్డుపై నిలువ ఉన్న మురుగునీరు



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

నవతెలంగాణ- వీపనగండ్ల

ప్రస్తుత సీజన్‌లో పల్లె, పట్టణం అని తేడా లేకుండా వైరల్ జ్వరాలు విస్తరిస్తుండడంతో జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక వైపు పగలు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండాగా మరో వైపు వానలు కురుస్తుండడంతో జనం జలుబు, దగ్గు శ్వాస సంబంధ వ్యాధుల భారిన పడుతున్నారు. వర్షాల కారణంగా పారిశుధ్యం లోపించడంతో దోమల వ్యాప్తి పెరిగి మలేరియా, చికున్ గున్యా, డెంగీ వంటి వ్యాధులు విస్తరించే ప్రమాదం ఉందని వీటిని అరికట్టాలంటే దోమల నివారణ ఒకటే మర్గామని వైద్యులు అంటున్నారు. దోమలు వ్యాప్తి చెంద కుండా ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీరు నిలువ ఉండకుండా, దోమ కాటు బారిన పడకుండా మండల వైద్యాధికారులు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తు న్నారు.

వైద్య, పంచాయతీ శాఖ సమన్వయంతో దోమల వ్యాప్తిని అరికట్టడం, తాగునీరు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకుంటే సీజనల్ వ్యాధులను అరికట్ట వచ్చంటున్నారు. ముఖ్యంగా పారిశుధ్య లోపంలేకుండా చూడాలని అందుకు పంచాయతీ సిబ్బంది ప్రతి రోజు గ్రామాల్లోని మురుగు కాలువలను శుభ్రం చేయడంతో పాటు రోడ్లపై మురుగు, వర్షం నీరు పారకుండా చూడాలంటున్నారు. తాగి పడేసిన కొబ్బరి బొండాలు, టీ కప్పులు, చిప్పలు దోమల వ్యాప్తికి కారణమవుతాయని ప్రజలు ఎక్కడ పడితే అక్కడ వాటిని పారవేయరాదంటున్నారు. కలెక్టర్ ఆదేశానుసారం వైద్య, పంచాయతీ అధికారులు ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వ హించాడంతో పాటు నీటి నిలువ గుంతల్లో ఆయిల్ బాల్స్ వేసి దోమలను నివారించడం, మురుగు కాలువల్లో వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని, తరచు బ్లీచింగ్ పౌడర్ చల్లడం, వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ, పైప్‌లైన్ లీకేజీ లేకుండా తగిన చర్యలు తీసుకోవడంతో పాటు జ్వరం బారిన పడిన వారిని గుర్తించి ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వంటి ముందస్తు చర్యలు చేపడితే మలేరియా, డెంగీ వంటి ప్రాణాంతక వ్యాధులను నియంత్రించ వచ్చంటున్నారు.

పారిశుధ్యాన్ని తొలగించాలి



సీజనల్ వ్యాధులు ప్రభలకుండా గ్రామాల్లో పంచాయతీ అధికారులు పరిశుధ్యాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలి. వీధులను శుభ్రం చేస్తూ తరచూ బ్లీచింగ్ పౌడర్ చల్లాలి. నీళ్ల ట్యాంకులను శుభ్రం చేయా లి. స్పెషల్ ఆఫీసర్లు గ్రామాల వైపు సరిగా రావడం లేదు.

\- మహేష్, పుల్గర్‌చర్ల గ్రామం

వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి



సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి. గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించడంతో పాటు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి. ప్రజలు ఆరోగ్యపరంగా ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలి.

\- ఈశ్వర్, రైతు సంఘం మండల నాయకుడు

అవగాహన కల్పిస్తున్నాం



సీజనల్ వ్యాధులని యంత్రణకు వైద్యశాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నాం. ప్రజలు అప్రమత్తంగా ఉండేలా వైద్య సిబ్బందితో అవగాహన కల్పిస్తున్నాం. ఉమ్మడి మండలంలో మలేరియా, డెంగీ కేసులు నమోదు కా లేదు. జ్వరం వంటి లక్షణాలు కని పించిన వెంటనే నిర్లక్ష్యం చేయ కూడా వైద్యులను సంప్రదించాలి. వేడి చేసి చల్లార్చిన నీటిని తాగాలి. ముఖ్యంగా ఇంటి పరి సరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలి.

\- డాక్టర్ రాజశేఖర్, మండల వైద్యాధికారి

సూచనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

- కలెక్టర్ ఆదర్శ్ సురభి
- భూ హక్కుల రికార్డు ముసాయిదా చట్టంపై చర్చ
- పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యేలు



సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలు, కలెక్టర్

నవతెలంగాణ- వనపర్తి

తెలంగాణ భూ హక్కుల రికార్డు ముసాయిదా చట్టం 2024 లో చేయాల్సిన మార్పు చేర్పులపై ప్రజలు ఇచ్చే సలహాలు సూచనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో కలక్టర్ అధ్యక్షతన కొత్త (ఆర్ఒఆర్‌బిల్లు - 2024) తెలంగాణ భూ హక్కుల రికార్డు ముసాయిదా చట్టం - 2024పై సలహాలు సూచనలు స్వీకరిం చేందుకు న్యాయవాదులు, రైతు సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, ప్రజా సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలు మెఘారెడ్డి, వాకిటి శ్రీహరి, జీ. మధుసూదన్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ భూహక్కుల రికార్డు ముసాయిదా చట్టం 2024 లో పొందుపరచిన అంశాలు, ధరణి పోర్టల్‌లో ఉన్న అంశాలను నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ భువనిసునీల్ వివరించారు. అనతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ చట్టంలో ఇంకా మెరుగైన అంశాలు చేర్చడానికి, అత్యధిక ప్రజలకు ఉపయోగపడే అంశాలపై ప్రజాప్రతినిధులు, న్యాయవాదులు, రైతు సంఘాల నాయకులు, ఉద్యోగులు సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు.

రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి మాట్లాడుతూ ధరణిలో ఉన్న సమస్యలను గుర్తించి ప్రజలకు మేలు కలిగే విధంగా కొత్త భూహక్కుల చట్టం తీసుకురావడం జరుగు తుందన్నారు. గ్రామాల్లో భూ రికార్డులను కాపాడటానికి అధికారి ఉండాలని సూచించారు త్వరలో కౌలు రైతులకు న్యాయం చేయడానికి కౌలు చట్టం రాబో తుందని తెలిపారు. భూ రికార్డుల విషయంలో అధికారులు తప్పులు చేయొద్దని సూచించారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం కొంత మంది స్వలాభం కోసం ధరణి చట్టాన్ని తీసుకువచ్చారని, ధరణి వల్ల అన్నదమ్ముల మధ్య పంచాయతీలు ఏర్పడ్డాయని అన్నారు. ధరణి వల్ల దాదాపు 20 లక్షల పట్టా భూములు ప్రొహిబిటెడ్ జాబితాలో చేరాయని, గ్రామాల్లో దేవాలయ భూముల చాలా ఉన్నాయని వాటికి సైతం భూ హక్కులు కల్పించే విధంగా చట్టంలో అవకాశం కల్పించాలని సూచించారు. కొత్త చట్టంలో ఏమైనా మార్పులు చేర్పులపై సలహాలు ఇస్తే ప్రభుత్వానికి పంపిస్తామన్నారు.

మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ధరణిలో చిన్న తప్పు జరిగితే సరి చేసుకోడానికి వీలు లేకుం డేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ చట్టం తీసుకొచ్చినా ముందుగా ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టిన తర్వాతే చట్టం రూపొందిస్తుందన్నారు. భూమి కలిగిన ప్రతి ఒక్కరూ తమ భూమి సంబంధించిన హక్కులు ఏ విధంగా పొందవచ్చు అనేది తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే రైతులు మోసపోకుండా ఉంటారన్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ చట్టాలను రూపొందించడంలో ప్రజా ప్రభుత్వం ప్రజలను భాగస్వాములను చేస్తుందన్నారు. దొరల భూమిని కాపాడుకోవడానికి చేసిందే ధరణి చట్టం అని అన్నారు. భూ సమస్యలు తొలగించి శాశ్వత పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త భూహక్కు చట్టం తెస్తుందని తెలిపారు. డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ టిపన్ కేటాయించే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగే ష్, ఆర్డీవో పద్మావతి, మున్సిపల్ చైర్ పర్సన్ పి మహేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మదనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, సి. సెక్షన్ సూపరింటెండెంట్ కిషన్ నాయక్, ప్రజా ప్రతినిధులు, బార్ కౌన్సిల్ సభ్యులు, సంఘాల నాయకులు, ఉపాధ్యాయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

బిల్లులో సవరణలు చేయాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి.బాల్‌రెడ్డి



చర్చావేదికలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి.బాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధరణిని భూమాతగా మారుస్తూ 20 సెక్షన్లతో చట్టాన్ని రూపొందించి ముసాయిదాపై సూచనలు, సలహాలు తీసుకోవడం మంచి పరిణా మన్నారు. తెలంగాణ హక్కుల రికార్డు ముసాయిదా బిల్లులో కొన్ని సవరణలు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాత హక్కులను పునరుద్ధరిస్తామని ప్రకటిం చిందన్నారు. కానీ కాంగ్రెస్ ముసాయిదా చట్టంలో సాగుదారుల హక్కులు కల్పించలేదన్నారు. దీనివల్ల కౌలు దారుల కు చాలా నష్టం జరుగుతుందన్నారు. 2011 అధికృత రైతుల చట్టాన్ని పునరుద్ధరించాలన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పంట రుణాలు, పంటల బీమా, ప్రకృతి వైపరీత్యాల నష్ట పరిహారం కల్పించాలన్నారు. ఆర్ఓఆర్ జాబితాను గ్రామాల వారిగా తయారు చేయాలన్నారు. భూ సమస్యలు పరిష్కారం కావాలంటే భూమిని కొత్తగా సర్వే చేసి, కొత్త నెంబర్లు ఇవ్వాలన్నారు. ఈ ముసాయిదాను ప్రతి గ్రామంలో గ్రామస్థాయి సదస్సులు పెట్టి రైతుల అభిప్రాయాలు తీసుకోవాలన్నారు.

ప్రతి కేసులో నిందితులకు శిక్ష పడాలి

- ఎస్పీ రావుల గిరిధర్



నవతెలంగాణ- వనపర్తి రూరల్

కోర్టులో చార్జిషీట్ వేసిన ప్రతి వ్యక్తికి కేసులో శిక్ష పడే వధంగా కృషి చేయాలని, నేరలకు పాల్పడితే శిక్ష పడుతుంది అనే భయం నేరస్తులకు కలిగించాలని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శనివారం ఆయన జిల్లా పోలీస్ కార్యాలయంలో కోర్టు డ్యూటీ అధి కారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టులో చార్జిషీట్ వేసిన ప్రతి కంటెస్టెంట్ కేసులో శిక్షణ శాతం పెంచేందుకు కోర్టు డ్యూటీ పోలీసు అధికారులు ఎస్సైలు సిఐలు న్యాయాధికారులతో కలిసి సమన్వయంతో కృషి చేయాలన్నారు. నేరాలకు పాల్పడితే శిక్ష పడుతుంది అనే భయం కలగాలని ఆయా కేసుల్లో శిక్షణ శాతం పెరగడం వల్ల పోలీసు వ్యవస్థ పై ప్రజలకు మరింత నమ్మకం కలుగుతుందన్నారు. కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధిలో ఫోక్సో కేసులో నేరస్తునికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష , రూ. 10 వేల జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి తీర్పు విధించడంతో కోర్టు లేజనానింగ్ అధికారి సత్యం, కోర్టు డ్యూటీ ఆఫీసర్ తిరుపతి, కోర్టు కానిస్టేబుల్స్ రమేష్ నాయక్, మన్నెంకొండ, ఖలీద్‌లను ఎస్పీ అభినందించారు. నేరాలను నియంత్రించడంతో పాటు నేరస్థులను కట్టడి చేయా లంటే పకడ్బందీగా దర్యాప్తు నిర్వహించి సరైన సాక్షాధారాలు, సాక్షుల వాంగ్మూలాలు సాంకేతిక వైద్య ఆధారాలను సేకరించి వాటిని సరైన పద్ధతిలో కోర్టుకు సమర్పించాలని తద్వారా నేరస్తులకు కోర్టులో శిక్ష విధించడం జరుగుతుందని తద్వారా నేరస్తులకు నేరాలకు పాల్పడాలంటే భయం కలిగే పరిస్థితి రావాలన్నారు. కోర్టు డ్యూటీ అధికారులు, ఎస్‌హెచ్‌ఎల్ సమిష్టిగా పని చేసి శిక్షల శాతం పెంచే దిశగా కృషి చేయాలని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారులు మంచిగా పని చేస్తే అవార్డులు, రివార్డులు వస్తాయని విధులు సక్రమంగా నిర్వర్తించక పోతే మెమోలు కూడా వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ముని డిసిఆర్బి ఎస్ఐ వెంకటస్వామి, కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

రైతులకు పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

కాలువల నిర్మాణంలో భూమి కోల్పోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, అన్నదాతల సమస్యల సత్వరమే పరిష్కరించాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నీటి పారుదల శాఖ అధికారులకు సూచించారు. శనివారం జిల్లా నీటి పారుదల శాఖ అధికారులతో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం చేపట్టనున్న, గతంలో చేపట్టిన కాలువల నిర్మాణంలో భూములు కోల్పోయిన అన్నదాతలకు వెంటనే నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కర్ని తండా లిఫ్ట్‌కు సబంధించి విద్యుత్ ఉప కేంద్రాన్ని త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, ఘనపురం మండలం మామిడిమాడ గ్రామంలో నేరేడు చెరువు పనులను వేగవంతం చేయాలని డిస్ట్రిబ్యూటరీ కాలువలపై బ్రిడ్జి నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డి 8, డి 2, ఎంజె 3, ఖాన్ చెరువు పనులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పూర్తి చేయాలని, రేవల్లి మండలం తలుపునూరు తండా 6ఎ రెగ్యులేటర్ దగ్గర మరో రెగ్యులేటర్ నిర్మించి నీటిని విడుదల చేయాలని, పీజెపి పంట కాలవను, ప్రధాన కాలువలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు.



డ్రగ్స్, గంజాయి మహమ్మారిపై కదం తొక్కిన యువత

నవతెలంగాణ-కొల్లాపూర్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్, గంజాయి మహమ్మారిపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతూ దాని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్న సందర్భంలో యువత గంజాయి, మత్తుకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకునే దిశగా అడుగులు వేయకుండా వారికి అవగాహన కల్పిస్తూ చైతన్య వంతం చేసేందుకు రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం కొల్లాపూర్ పట్టణంలో వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు, యువతతో కలిసి పట్టణ పురవీధులగూండా భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఆర్డీవో కార్యాలయం ముందు ర్యాలీని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, రత్నగిరి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ జూపల్లి అరుణ్ జెండా ఊపి ప్రారంభించారు. ఎన్టీఆర్ చౌరస్తాలో రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వేదిక దగ్గర సెయింట్ జోసెఫ్ విద్యార్థులు డ్రగ్స్ మహమ్మారిపై చేసిన ప్రదర్శన విద్యార్థులను ఆలోచింపజేసింది. కార్యక్రమంలో డీఎస్పీ బి.శ్రీనివాస్, ఎక్సైజ్ సూపరింటెంట్ గాయత్రి, ఎక్సైజ్ సీఐ నాగిరెడ్డి, కొల్లాపూర్ సీఐ మహేష్, కొల్లాపూర్ ఎస్సై హృషీకేశ్, కోడేరు ఎస్సై గోకరి, పెంట్లవెల్లి రామన్ గౌడ్, పెద్దకొత్తపల్లి ఎస్సై సతీష్, ఎస్సై హనుమంతు, పోలీసు, ఎక్సైజ్ శాఖల సిబ్బంది, రత్నగిరి ఫౌండేషన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

'పశు పోషణతో మహిళలు ఆర్థికాభివృద్ధి చెందాలి'

నవతెలంగాణ-బిజినేపల్లి



పశు పోషణతో మహిళలు ఆర్థి కంగా అభివృద్ధి చెందాలని ఐకేపీ ఏపీఎం రజిత అన్నారు. మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని మండల సమైక్య కేంద్రంలో స్వయం సహాయక సంఘం సభ్యులు, రైతులకు పశు పోషణ వాటి వల్ల కలుగు లాభాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీపీఎం ప్రత్యేక అధికారి నరసింహ, సమాఖ్య అధ్యక్షులు తిరుపతమ్మ, వెటర్నరీ డాక్టర్ జీవిత, సీసీలు, అకౌంటెంట్, వివోఏలున్నారు.

ప్రభుత్వ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



మండల పరిధిలోని చెన్నపురావు పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం శ్రీకృష్ణాష్టమి సందర్భంగా చిన్నారుల చేత కృష్ణుడు గోపికల వేషధరణలతో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీపతి, రాధరమణి, లోకేశ్వరి,విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

'15 రోజుల్లో ఏకరూప దుస్తులు కుట్టివ్వాలి'

నవతెలంగాణ-తిమ్మాజీపేట

విద్యార్థులకు 15 రోజుల్లో ఏకరూప దుస్తులను త్వరగా కుట్టి ఇవ్వాలని ఏపీఎం శ్రీహరి మహిళా సంఘం సభ్యులకు ఆదేశించారు. శనివారం మండల మహిళా సమాఖ్యలో మహిళా శక్తిలో భాగంగా పాఠశాలలో చదివే విద్యార్థులకు ఏకరూప దుస్తులను అన్ని గ్రామ సంఘాలకు స్వయం సహాయక సంఘాల మహిళలకు కుట్టడానికి పంపిణీ చేశారు. వివోఏలు టైలర్లను ఫాలప్ చేసి త్వరగా కుట్టేందుకు చూడాలని వివోఏలకు సూచించారు. కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రుద్రమదేవి, సీసీలు నాగరాజు, యాదమ్మ, తిరుపతమ్మ, మంగమ్మ, వెంకటేశ్వరమ్మ మహిళ వివోఏలు ఉన్నారు.

ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన

నవతెలంగాణ-కందనూలు



నాగర్‌కర్నూల్ జిల్లా, తూడుకుర్తి కేంద్రంలో శనివారం ప్రభుత్వ ఆయుర్వేద డిస్పెన్సరీలో, నేషనల్ ఆయుష్ మిషన్ తరపున జీరియాట్రిక్ - వయో వృద్ధుల అన్నిరకాల ఆరోగ్య సమస్యలకు పరీక్షించి ఉచితంగా మందులు ఇవ్వబడినది. ఇందులో వందకు పైగా వృద్ధులు పాల్గొని వైద్య సేవలు పొందారని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సురేష్ తెలిపారు. వైద్య శిబిరంలో డాక్టర్ మంజుల, ఫార్మసిస్టులు గోవిందు, మురళి కృష్ణ, చుక్కమ్మ జహంగీర్ బాబాల ఆధ్వర్యంలో జరిగింది.

అంగన్వాడీ విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

నవతెలంగాణ-తిమ్మాజీపేట



మండలంలోని మారేపల్లి గ్రామంలో ఒకటో సెంటర్ అంగన్వాడీ విద్యార్థులకు కాంగ్రెస్ నాయకులు నేరేళ్లపల్లి మనోహర్ తన తల్లి కిష్టమ్మ జ్ఞాపకార్థం బ్యాగులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బ్యాగులు, పలకలు, కంబాక్సులు, వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వసంత, విద్యార్థులు, గ్రామస్తులు ఉన్నారు.

కారు బోల్తా.. తప్పిన ప్రాణ నష్టం

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్



అదుపుతప్పి కారు బోల్తా పడిన సంఘటన నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని వనపట్ల గేట్ సమీపంలో చోటు చేసుకుంది. డీపీఎం ప్రత్యేక అధికారి నరసింహ నాగర్‌కర్నూల్ మండలం వనపట్ల గేట్ సమీపంలో టీఎస్ 09 ఎఫ్ఏ 4823 నెంబర్ గల బ్రీజా కారు శనివారం పెద్ద ముద్దునూరు నుండి నాగర్‌కర్నూల్ వైపు వస్తుండగా వనపట్ల గేట్ సమీపంలో అదుపుతప్పి బోల్తాపడింది. కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులకు బెలూన్స్ ఓపెన్ కావడంతో స్వల్ప గాయాలయ్యాయి. జిల్లా కేంద్రానికి చెందిన గుమ్మడి మధుసూదన్ తన డ్రైవర్‌తో పెద్ద ముద్దునూరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇంటి వద్ద నుండి నాగర్‌కర్నూల్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మాడల్ పాఠశాల బాల సభ

నవతెలంగాణ-వెల్దండ



వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్షరజ్యోతి కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రం లోని మోడల్ స్కూల్‌లో బాలసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే డీఈఓ, ఎంఇఓ, ప్రిన్సిపాల్, యాంకర్లుగా వ్యవహరించారు. బాలసభ ద్వారా పిల్లలలో సృజనాత్మకతను వెలికితీయడం, నాయకత్వ లక్షణాలు పెంపొందం జరుగుతుందన్నారు. కార్యక్ర మంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, రాధాకృష్ణ, వెంకటేశ్వర్లు, మాధవి, మంజుల, అనురాధ, దిల్షత్ బేగం, పీఈటీ రవీందర్, వందేమాతరం ఫౌండేషన్ వాలంటీర్ జ్యోతి ఉన్నారు.

అమ్మవారికి ఘనంగా నజర్ బోనాలు

నవతెలంగాణ-వంగూరు



గెల్వలాంబ మాత బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం మొదటి రోజు వైశ్యుల కుమ్మరి వాండ్ల నజర్ బోనంతో పాటు సాంస్కృతిక కార్యకలాపాలు కోలాటాలతో వైభవంగా మహిళలు సాంప్రదాయబద్ధంగా కట్టుబొట్టుతో అమ్మ బైలెల్లినాదో అనే విధంగా గెల్వలాంబ మాతకు బోనాలు సమర్పించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా శ్రావణమాసంలో ఈ బోనాలు నేటి నుండి 28 వరకు వివిధ కులాల వారీగా భక్తులు పాల్గొని పండుగ జరుపుకుంటారు.

డీసీసీబీ చైర్మన్‌గా.. మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి నియామకం పట్ల హర్షం

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



రాష్ట్ర ప్రభుత్వం డీసీసీబీ చైర్మన్‌గా మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డిని నియమించడంపట్ల పెద్దకొత్తపల్లి సింగిల్ విండో చైర్మన్ బుడుగు శ్రీనివాసులు యాదవ్, కొత్తపేట సింగిల్ విండో చైర్మన్ కట్ట రాజేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ యువ నాయకులు దండు నరసింహ, మండల కాంగ్రెస్ నాయకులు చంద్రయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పెద్దకొత్తపల్లి సింగిల్ విండో చైర్మన్ బుడుగు శ్రీనివాస్ యాదవ్ పెద్దకొత్తపల్లి సొసైటీని డీసీసీబీగా మార్చాలని కోరగా విష్ణువర్ధన్ రెడ్డి పెద్దకొత్తపల్లి సొసైటీని డీసీసీబీగా మారుస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణ ప్రక్రియను వేగవతం చేయండి

- కేంద్రమంత్రికి మంత్రి జూపల్లి వినతి
- సెప్టెంబర్ నెలాఖరులోగా టెండర్లు ప్రారంభయ్యేలా చర్యలు తీసుకుంటాం
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరి

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా కృష్ణా నదిపై సోమశిల(తెలంగాణ) -సంగమేశ్వర (ఆంధ్రప్రదేశ్) మధ్య డబుల్ డెక్కర్ కేబుల్ ఐకానిక్ బ్రిడ్జ్ నిర్మాణ ప్రక్రియ వేగవం తమయ్యేలా చూడాలని కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. శనివారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరితో మంత్రి జూపల్లి సమావేశమయ్యారు. కొల్లాపూర్ నియోజకవర్గ పరిధితోని ఐకానిక్ బ్రిడ్జ్ నిర్మాణంతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్‌లోని వివిధ జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టుల గురించి ఆయనతో సుదీర్ఘంగా చర్చించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి ష్టాత్మకంగా ఉభయ తెలుగు రాష్ట్రాల నడుమ కృష్ణా నదిపై రూ.1,082. 56 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఐకానిక్ తీగల వంతెన నిర్మాణ ప్రక్రియ వివిధ కారణాల వల్ల గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉందని, నిర్మాణ పనులు ప్రారంభ య్యేలా చర్యలు తీసుకోవాలని నితిన్ గడ్కరీని కోరారు. ఈ వంతెన నిర్మాణంతో తెలుగు రాష్ట్రాల్లో పర్యావరణ, దేవాలయ పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడమే కాకుండా, రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలకు మరింత సులువైన మార్గం ఏర్పడటంతో పాటు తెలంగాణ నుంచి తిరుపతికి కనీసం 70-80 కిలో మీటర్ల మేర దూరం తగ్గే అవకాశం ఉందని, గంటన్నర ప్రయాణ సమయాన్ని తగ్గిస్తుందని, అంతేకాకుండా ప్రయాణికులు పడవ ప్రమాదాల భారిన పడకుండా.. సురక్షిత ప్రయాణానికి దోహదపడుతుందని వివరించారు. చుట్టూ విశాలమైన శ్రీశైలం జలాశయం, నల్లమల అడవి, ఎత్తైన



పర్వతాల మధ్య నిర్మించే ఈ వంతెన తెలంగాణ వైపున లలితాసోమేశ్వర ఆలయం, ఆంధ్రప్రదేశ్ వైపున సంగమేశ్వర ఆలయాన్ని చూడటానికి ఇదో కేంద్రంగా మారుతుందని తెలిపారు. ఇంతటి ప్రతిష్టా త్మకమైన ప్రాజెక్టు పనులు త్వరితగతిన ప్రారంభమయ్యేలా చూడాలని గడ్కరీకి విన్నవించారు. దీనిపై నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించినట్లు మంత్రి జూపల్లి తెలిపారు. అవసరమైన ప్రక్రియలన్నింటినీ పూర్తి చేసి సెప్టెంబర్ నెలాఖ రులోగా టెండర్లు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామినిచ్చినట్లు చెప్పారు. మరోవైపు అలంపూర్ 'ఎక్స్' రోడ్ (ఎన్‌హెచ్-44) నుండి నల్గొండ (ఎన్‌హెచ్-565) వరకు 203.5 కి.మీ రోడ్డు అలంపూర్, జట్రోల్, పెంట్లవెల్లి, కొల్లాపూర్, లింగాల్, అచ్చంపేట, హాజీపూర్, డిండీ, దేవరకొండ-మల్లేపల్లి మార్గం ద్వారా కృష్ణానది మీద 1.5 కి.మీ ప్రధాన వంతెనను కలిగి ఉండే రోడ్డును జాతీయ రహదారిగా అప్‌గ్రేడ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని గడ్కరీని కోరారు. ఈ రహదారి నిర్మాణం వల్ల పరిశ్రమలు, వ్యవసాయ వృద్ధి- మార్కెటింగ్ సులభతరం అవుతుందని, రాకపోకలు మెరుగుపడి దూరం భారం తగ్గడంతో పాటు వైద్యం సౌకర్యాలు మరింత చేరువవుతాయని, ముఖ్యంగా ఈ ప్రాంత గిరిజనులకు ఎంతో మేలు చేస్తుందని వివరించారు. వీటన్నింటిని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని గడ్కరీ సానుకూలంగా స్పందించారు.

నిబంధనల ప్రకారమే ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

- కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ-తాడూరు

ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఎల్‌ఆర్‌ఎస్ (లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం తాడూర్ మండల కేంద్రంలోని శివారులో గల 401, 646 సర్వే నెంబర్‌లలో బంగిరాల సునీత, ఈరోల్ల పకీరయ్య, ఈరోల్ల బాలప్ప, ఈరోల్ల వీరయ్య, వినకులయ్యలు యజమానులు తన ప్లాట్ రెగ్యులరైజేషన్ కోసం ఆన్‌లైన్‌లో చేసుకున్న దరఖాస్తును ఆ స్థలం వద్ద ఎల్‌ఆర్‌ఎస్ యాప్ ద్వారా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సదరు యజమానుల ప్లాట్‌కు సంబంధించిన పత్రాల వివరాలను అధి



కారులతో అడిగి తెలుసుకున్నారు. రహదారికి ఎంత మేర విస్తీర్ణం ఉందని, కొలతలను కలెక్టర్ పరిశీలించాలని సూచించారు. అన్ని పత్రాలు సవ్యంగా ఉన్న వాటిని ముందుగా ఆమోదం కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. పత్రాలు సరిగా లేని వాటిని పెండింగ్‌లో ఉంచాలని సూచించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు పెండింగ్‌లో ఉన్న 33 ధరణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని తహసీల్దారు ప్రమీలను ఆదేశించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డాక్టర్ గత రెండు రోజుల నుంచి హాజరు కాలేదని తెలుపగా కలెక్టర్ వెంటనే డీఎంహెచ్‌ఓను ఫోన్ ద్వారా షోకాస్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు. విధులకు హాజరుకాని వైద్య సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆయన డీఎంహెచ్‌ఓను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్‌రావు, తహసిల్దార్ ప్రమీల, ఎంపీడీవో జ్యోతి పరిష్య, ఎంపీఓ బ్రహ్మాచారి, కార్యదర్శి ఉన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలి



- డిప్యూటీ డీఎంహెచ్ఓ వెంకట దాస్

నవతెలంగాణ-తాడూరు

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ వెంకట దాస్ అన్నారు. శనివారం తాడురు కేజీబీవీ హాస్టల్‌లో సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు విద్యార్థినులకు అందుతున్న డైట్ గురించి అడిగి తెలుసుకున్నారు. రక్తహీనత గురించి ప్రతివారం ఐరన్ మాత్రలు వేసుకోవాలన్నారు. స్టోర్ రూం, వంటగది భోజనశాలను, హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఎ శ్రీనివాసులు, హెల్త్ కేర్ నరసింహ, ఎస్ఓ విజయ, సూపర్వైజర్ రజిత, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు, అనుమా, శమీన్, ఆశ కార్యకర్త శశికళ పాల్గొన్నారు.

పదర పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-అచ్చంపేట

పదరా మండల పోలీస్ స్టేషన్ను శనివారం ఆకస్మికంగా అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాసులు కమిటీ చేశారు. వివిధ రకాల రికార్డులు పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. వాహనదారులు హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఫిట్నెస్ లేని వెహికల్ నడపొద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో సక్రమంగా ఉండాలన్నారు. అనంతరం స్థానిక కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాల సందర్శించారు. విద్యార్థులకు సైబర్ క్రైంపైన అవగాహన కల్పించారు. ఎన్విరాన్మెంట్ గురించి, కిచెన్‌లోకి వెళ్లి ఆహార పదార్థాలను తనిఖీ చేసినారు. భోజనశాల పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యతగా భోజనం వండి పెట్టాలని సూచించారు. అవకాశాలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని విద్యార్థినిలకు సూచించారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి : డీఎస్పీ

- నెంబర్ ప్లేట్ లేని వాహనాలు కనిపిస్తే సీజ్ చేస్తాం

రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు కచ్చితంగా పాటించాలని అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాస్ సూచించారు. శనివారం ఆయన నవ తెలంగాణతో మాట్లాడారు. వివిధ పనులు అవసరాల కోసం బయటికి వెళ్లిన ప్రజలు సురక్షితమైన ప్రయాణం చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఎలిమెంట్ లేకపోవడం వల్ల విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు. వారి కుటుంబాలు అనాధలుగా మిగులుతున్నారని ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెంట్ వినియోగించాలన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతే పట్టుబడినప్పుడు సంబంధించిన తల్లిదండ్రుల పైన కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా నెంబర్ ప్లేట్ లేకుండా కనిపించే వాహనాలను, ప్రధానంగా ట్రాక్టర్లు అధికంగా కనిపిస్తున్నాయి. పట్టుబడినప్పుడు సీజ్ చేస్తామని హెచ్చరించారు. మద్యం మత్తులో డ్రైవింగ్, రాంగ్ రూట్‌లో డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా వంటి నిర్లక్ష్యపు డ్రైవింగ్ చేయ్యొద్దని, జాగ్రత్తగా డ్రైవ్ చేయండి, మీ కుటుంబాన్ని సురక్షితంగా ఉంచుకోవాలని డీఎస్పీ కోరారు.

పేదవిద్యార్థులకు ఉపకారవేతనాలు అందజేత

నవతెలంగాణ-బిజినేపల్లి



మండలంలోని లట్టుపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న మారుమూల గ్రామాల రైతు కుటుంబాలకు చెందిన పదో తరగతి విద్యార్థులకు ఉపకార వేతనంగా ఒక్కొక్కరికి రూ.2500 చొప్పున 10 మందికి అందజేశారు. లట్టుపల్లికి చెందిన ఆగ్రో రైతు సేవా కేంద్రం దుకాణం యజమాని సోమిరెడ్డి కోరిక మేరకు బయోస్టాడ్ కంపెనీ ప్రతినిధులు శనివారం మొత్తం రూ.25వేల నగదు చెక్కులను అందజేసినట్లు కంపెనీ కార్యదర్శి విజయ్‌కుమార్ గౌడ్ తెలిపారు. 11ఏళ్లుగా కంపెనీ తరపున ఉత్తమ ప్రతిభ కనబరిచిన 10 మంది రైతు కుటుంబాల విద్యార్థులకు ఉపకార వేతనాలు చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం పాఠశాల హెచ్‌ఎం తిరుపతయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆర్థిక సహకారం అందించిన వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏఈఓ అఖిల్, కంపెనీ ఉద్యోగి సాయితేజ, మాజీ సర్పంచ్ జంగం వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ చంద్రగౌడ్, తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రత్యేక బస్సులు కేటాయించాలని రాస్తారోకో

నవతెలంగాణ-తాడూరు

తాడూరు మండలం అంతారం గ్రామంలో బస్ పాస్ విద్యార్థులకు ప్రత్యేక బస్సు కేటాయించాలని డిమాండ్ చేస్తూ డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో శనివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం మంచి పరిణామం కానీ, విద్యార్థినీ, విద్యార్థులకు బస్సులో సౌకర్యం లేక రద్దీ ఎక్కువై అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మేడ్‌పూర్ దగ్గర విద్యార్థులు నడిచేది, ఆకు నెల్లికుదురు, అంతారం, ఏటిధర్పల్లి, గోవిందాయిపల్లి, ఐతోల్, బలంపల్లి గ్రామాలకు ఒకే ఒక్క బస్సు నడిచేది. అది కూడా రద్దీ ఎక్కువ ఉన్న సమయంలో ఈ బస్సు మిస్ అయితే మరో దిక్కు లేదన్నారు. కల్వకుర్తి బస్సు డిపో మేనేజర్ ఈ విషయాన్ని గమనించి విద్యార్థులకు బస్సు ఏర్పాటు చేయాలని కోరారు. లేనిపక్షంలో విద్యార్థులతో మేడి



పూరు వద్ద రోడ్డును దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ నాయకులు కొమ్ము గోపాల్, శుద్ధ కంటి కృష్ణయ్య, రాము, లక్ష్మయ్య, రాజు, బాబు, శేఖర్, విద్యార్థులు అనూష, నందిని, విజయ, అఖిల, జ్యోతిక,లలిత పాల్గొన్నారు.

భూసార పరీక్షలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-వెల్దండ



ప్రతి విద్యార్థి భూసార పరీక్షల పై అవగాహన కలిగి ఉండాలని ఏఈవో గణేష్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు పాఠశాల భూసార ఆరోగ్య పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈవో గణేష్ మాట్లాడుతూ భూసార పరీక్షలు చేసి ఆ నేల స్వభా వాన్ని గుర్తించాలన్నారు. నేల స్వభావాన్ని గుర్తించి ఆ నేలలో పంటలను సాగు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో భూసార పరీక్ష నిమిత్తం మట్టి నమూనాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు యాదగిరి, అమర్ సింగ్, దానయ్య, జనియర్ అసిస్టెంట్ శివ, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్యం



- మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.కతలప్ప

నవతెలంగాణ-బిజినేపల్లి

ప్రతి కుటుంబం వారు వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ, పరిసరాలశుభ్రత పాటిస్తేనే ఆరోగ్యంగా ఉండవచ్చని బిజినపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.కతలప్ప అన్నారు. శనివారం మండల పరిధిలోని మంగనూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు గ్రామసభలో ప్రజలకు కాలానుగుణంగా సోకే వ్యాధులు, నివారణ చర్యలు తీసుకునే విషయాలపై ఆరోగ్య అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం ఉండుటకు ఇంటింటా సందర్శిస్తూ ఆరోగ్యంపై అవగాహన పెంచారు. ఇటీవల కురుస్తున్న వర్షాలు, తద్వారా వృద్ధి చెందే దోమలు, క్రిమి కీటకాలు, వాటి ద్వారా సోకే విష జ్వరాలను సోకకుండా ఉండుటలో భాగంగా పలువిధులలో పంచాయతీ కార్యదర్శి సిబ్బంది, అంగన్వాడీ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలతో ఇంటింటా పరిసరాలను పరిశీలిస్తూ, ఆరోగ్య అవగాహన కల్పించారు. మురికి కాల్వలను నీటి, ట్యాంకులను ఇతర పరిసరాలను క్షుణ్ణంగా పంచాయతీ కార్యదర్శి సిబ్బందితో పరిశీలించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త యాదగిరి, శశికళ గ్రామ పంచాయతీ కార్యదర్శి పర్వతాలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

27న నాగర్‌కర్నూల్‌లో బోనాల ఉత్సవాలు

నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలో నాగర్‌కర్నూల్ గ్రామకంఠంలో వెలసిన పోచమ్మ, ఈదమ్మ అమ్మవార్లకు శ్రావణమాసం, మోఖార్తి, మంగళవారం బోనాల ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షులు తిమ్మాజీపేట్ పాండు, ఉత్సవ కమిటీ కార్యదర్శులు, సభ్యులు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రతినిత్యం నాగర్‌కర్నూల్‌లో నివసిస్తున్న వారిని కాపాడుతున్న అమ్మవార్లకు ప్రజలు, భక్తులు, రైతులు మొక్కులు తీర్చుకోవాలని కోరారు. భక్తులు మరిన్ని వివరాలకు 9440179345లో సంప్రదించాలన్నారు.

యువత ప్లేట్‌లెట్లు దానం చేయడానికి ముందుకు రావాలి

- రెడ్‌క్రాస్ జిల్లా సెక్రటరీ రమేష్ రెడ్డి

నవతెలంగాణ-కందనూలు

యువత ప్లేట్లేట్లు దానం చేయడానికి ముందుకు రావాలని రెడ్‌క్రాస్ జిల్లా సెక్రటరీ రమేష్ రెడ్డి కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ, పీజీ కలశాల విద్యార్థులకు ప్లేట్లేట్స్ దానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ రోగుల ప్రాణాలు కాపాడేందుకు యువత ప్లేట్లెట్లు దానం చేయడానికి ముందుకు రావాలన్నారు. ప్రస్తుతం ప్రతి చోటా సీజనల్ వ్యాధులతో బాధపడుతున్నారని, డెంగ్యూ కేసుల్లో ప్లేట్లెట్లు చాలా వేగంగా పడిపోతుండటంతో రోగులకు ప్రాణాపాయం కలుగుతున్న పరిస్థితి ఉందన్నారు. ఈ సంక్షోభాన్ని అధిగమించడానికి యువత ముందుకు వచ్చి ప్లేట్లెట్లు దానం చేయడం ఆవశ్యకమన్నారు. అనంతరం జనరల్ ఆస్పత్రి ఆర్ఎం ఓ డా.దశరథం మాట్లడుతూ గత కొద్ది రోజులుగా డెంగీ వ్యాధి విపరీతంగా విస్తరిస్తోంది. డెంగీ వైరస్ సోకిన కొందరిలో ప్లేట్లెట్ల సంఖ్య వేగంగా తగ్గిపోతుంటుందన్న విషయం తెలిసిందే. కానీ డెంగీ పెచ్చరిల్లుతున్న ఈ సమయంలో ప్లేట్లెట్లు ఇవ్వడం చాలా మంది ప్రాణాలను కాపాడుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా యూత్ రెడ్‌క్రాస్ కన్వినర్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ఉమరే, అధ్యాపకులు రమేష్, కోదండరామ్, ప్రసాద్ పాల్గొన్నారు.

'విద్యతో పాటు క్రీడల్లో ప్రతిభను చాటాలి'

నవతెలంగాణ-పెంట్లవెల్లి



మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం ఎస్‌జీఎఫ్ 68వ మండలస్థాయి ఆటల పోటీలను నిర్వహించారు. ఈ ఆట పోటీలలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొని కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ ఆటలలో బాలురు, బాలికలు తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ ఆటల పోటీలను జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల నోడల్ అధికారి సి.కురుమయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల స్థాయి క్రీడా పోటీల ఇంచార్జ్ ఫిజికల్ డైరెక్టర్ తూర్పు కుమార స్వామి మాట్లాడుతూ ఈ ఆటల పోటీలను విజయవంత చేయడానికి సహకరిం చిన పీడీలు, పీఈటీలు, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ డివిజన్ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను వారు అభినందించారు. తర్వాత జరిగే డివిజన్, జిల్లా స్థాయి పోటీలలో కూడా విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి మండల పాఠశాలలకు పేరు ప్రఖ్యాతలు తేవాలని వారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగన్మోహన్ రెడ్డి, రాజేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాలకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం రూ.30 కోట్లతో ప్రతిపాదనలు

నవతెలంగాణ-అచ్చంపేట

అచ్చంపేట నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలకు బీటీ రోడ్డు సౌకర్యం కల్పించాలని ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సూచన మేరకు పంచాయతీరాజ్ అధికారులు నివేదికలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించారు. ఉప్పునుంతల మండలంలోని తిరుమలాపూర్ నుండి జప్తి సదగోడు రోడ్డుకు రూ.3కోట్ల 50లక్షలు, ఉప్పునుంతల నుంచి పలకపల్లి రోడ్డుకు రూ.5కోట్ల 10లక్షలు, అచ్చంపేట మండలంలోని ఐనల్ నుండి కన్యతండ రోడ్డుకు రూ.2కోట్లు, బల్మూర్ మండలంలోని రామాజీపల్లి నుండి లింగాల పీడబ్ల్యూ రోడ్డు వయా వరం రామాజీపల్లి రోడ్డుకు రూ.3కోట్ల 33లక్షలు, మహాదేవపూర్-లింగాల్ వయా చెన్నారం, రామాజీపల్లి రోడ్డుకు రూ.7కోట్ల 20లక్షలు, పదర మండలంలోని బాపనపాడు మారడుగు రోడ్డుకు కోటి 80లక్షలు, అమ్రాబాద్ మండలంలోని లక్ష్మాపూర్ తండా నుంచి లక్ష్మీనరసింహ టెంపుల్ వరకు రూ.2కోట్ల 70లక్షలు, చారకొండ మండలంలోని చారకొడ నుంచి రాంపూర్ రూ.3 కోట్ల 60 లక్షలు మొత్తం గ్రామీణ మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా నిర్మాణం చేయడానికి రూ.30 కోట్లతో



పంచాయతీరాజ్ అధికారులు ఉన్నత అధికారులకు నివేదికలు సిద్ధం చేసి పంపించారు. ప్రభుత్వ నుండి ఆర్థిక శాఖ నుండి అనుమతులు రాగానే టెండర్లు ప్రారంభించేందుకు అవకాశాలున్నాయి.

పలు శుభకార్యల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ

పెద్దకొత్తపల్లి : మండలం పరిధిలోని తిర్నపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సాలయ్య కుమార్తె నందిని-నాగరాజు వివాహానికి, పెద్ద కారుపాముల గ్రామానికి చెందిన సీఐ కార్యాలయంలో టైపిస్టుగా పనిచేస్తున్న భార్గవ్ గృహ ప్రవేశం, అలాగే పుట్టు పంచే, పుట్టు చీర కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ జిల్లా గ్రంథాలయం చైర్మన్ నాగపూరి విష్ణు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు బాలస్వామి, మాజీ ఎంపీటీసీ రవికుమార్, మాజీ సర్పంచ్ సత్యం, మాజీ ఉప సర్పంచ్లు మల్లేష్ యాదవ్, సొంట ఎల్లయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ రావు, రాకేష్ ఉన్నారు.

అంగన్వాడీ సెంటర్‌లో ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ - గట్టు

గట్టు మండలంలోని పెంచికలపాడు,రాయపురం, అంగన్వాడీ కేంద్రాలను జిల్లా సంక్షేమ అధికారిని సుధారాణి సందర్శించారు. గట్టు మండలంలోని మోడల్ అంగన్వాడీల సివిల్ వర్క్ పరిశీలనలో భాగంగా రాయపురం-1 , పెంచికలపాడు -1 అంగన్వాడీ కేంద్రాలను జిల్లా సంక్షేమ అధికారిని సుధా రాణి మేడం ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు అంగన్వాడి కేంద్రాలకు మోడల్ పెయింటింగ్స్, ట్యాప్ కనెక్షన్ టాయిలెట్ ఫెసిలిటీ, ఎలక్ట్రిసిటీ, న్యూట్రి గార్డెన్ వంటి ఏర్పాట్ల ను పరిశీలించి రెండు రోజులలో పూర్తి చేయించాలని సంబంధిత అధికారులతో మాట్లాడారు.అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల హజరు శాతం పరిశీలించి, కేంద్రంలో ఉన్న పిల్లలను మ్యాట్స్ పైన కూర్చోబెట్టేలా తగిన ఏర్పాటు్లు చేసుకోవాలని టీచర్లను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకి వర్ణమాల, అంకెలు, ఆల్ఫాబెటిస్, వంటి పూర్వ ప్రాథమిక విద్య నైపుణ్యాలను పెంచాలని సూచించారు. అన్ని అంగన్వాడి కేంద్రాలలో న్యూట్రి గార్డెన్ ఏర్పాటు చేసుకొనుటకు సంబంధిత గ్రామపంచా యతీ కార్యాలయ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ఆమెతోపాటు అంగన్వాడీ సూపర్వైజర్ నాగరాణినవీన్, నాగరాజులు పాల్గొన్నారు.

షాదీముబారక్ చెక్కుల పంపిణీ : ఎమ్మెల్యే



నవతెలంగాణ - ధరూర్

గద్వాల జిల్లా కేంద్రంలోని పేదింటి ఆడపడుచులకు అండగా నిలిచిన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. కళ్యాణ లక్ష్మి/ షాదీముబారక్ చెక్కుల ను పాల్గొన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేశారు. కేటీ దొడ్డి మండల పరిధిలోని వివిధ గ్రామంలోని సంబంధించిన ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, రమేష్ నాయుడు, మాజీ ఎంపీపీలు ప్రతాప్ గౌడ్, రాజారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, సింగిల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి, నాయకులు చక్రధర్ రావు, రాధాకృష్ణారెడ్డి, నాగన్న నర్సింహులు,శివారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపిక

గట్టు : మండల పరిధిలోని మాచర్ల గ్రామంలోనే ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలల క్రీడా మైదానం లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గట్టు మండలంలోని అండర్ 14, అండర్ -17 విభాగంలో వాలీబాల్, కబడ్డీ ,ఖో ఖో ఆటల పోటీ లను నిర్వహించారు. ఈ పోటీలో ప్రతిభ కనబరిచిన వారిని మండలం స్థాయి టీమ్ లుగా ఏర్పాటు చేసి వారిని జిల్లా స్థాయి జరిగే ఆట పోటీలలో సెలక్షన్ చేశారు. ఈ సెలక్షన్ చేసిన వాళ్ల జిల్లా స్థాయిలో సెలక్షన్‌లో ఆడతారని ఫీజికల్ డైరెక్టర్ నరసింహ తెలిపారు.ఈ పోటీలకు ముఖ్య అతిథిగా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ. జితేందర్ హాజరయ్యారు, ఈ కార్యక్రమం లో స్కూల్ ఇన్ ఛార్జ్ హెడ్ మాస్టర్ రఘు ,వివిధ పాఠశాలల పీటీ లు బషీర్, రాములమ్మ జగదీశ్, రఘు, మల్లేశ్వరి, స్వప్న,నరసింహ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



నవ తెలంగాణ - క్రిష్టా

మండలలోని తంగడిగి, క్రిష్టా గ్రామానికి సమీపంలో రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందినట్టు మహబూబ్ నగర్ రైల్వే జీఆర్పి సయ్యద్ అక్బర్ తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం ఉదయం ముంబై నుంచి కన్యాకుమారికి వైపు వెళ్లే రైలు ఢీకొనడంతో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే స్టేషన్ సిబ్బంది ఇచ్చిన సమాచారం మేరకు ఘటనా స్థలాన్ని పరిశీలించామన్నారు. మృతుని వయస్సు 45 నుంచి 50 సంవత్సరాల మధ్యన ఉంటుందని, ముదురునీలిరంగు టీషర్ట్, బ్రౌన్ కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడని, మృతుని వద్ద ఎటువంటి ఆధారాలు లభించలేదని తెలిపారు. మృతదేహాన్ని మహబూబ్ నగర్ కేంద్ర ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు కృష్ణ లేదా మహబూబ్‌నగర్ రైల్వే పోలీసులకు తెలపాలన్నారు.

ముంపు గ్రామాన్ని ఆర్డీఓ సందర్శ

గట్టు : మండలం చిన్నోనిపల్లి గ్రామాన్నికి వరద ముంపుగ్రామం నుంచి నీరు బయటకి వెళ్లే విధంగా పనులను ప్రారంభించగా ఇట్టి పనులను లింగాపురం గ్రామానికి చెందిన కొందరు రైతులు అడ్డుకున్నారు. ఈ విషయాన్ని స్థానిక గట్టు మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి తెలిపారు. తక్షణమే స్పందించి జిల్లా స్థాయి అధికారులతో మాట్లాడి శనివారం ఆర్డీవో గట్టు తహసీల్దార్ సరిత రాణి అధికారులు సందర్శించారు. రిజర్వాయర్ లోని వర్షపు నీరుని బయటకి పంపే విధంగా రిజర్వాయర్ కింద ఉన్న రైతులతో మాట్లాడి ఒప్పించి కాల్వ తీసి నీటిని బయటకు పంపే విధంగా కొక్లోయినర్ ద్వారా పనులను ప్రారంభించారు. దీన్ని వల్ల చిన్నోని పల్లి గ్రామానికి వర్షపు వరద నీటి వల్ల వచ్చే ముంపునకు గురయ్యే అవకాశం ఉండేదన్నారు.ఈ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గట్టు తహసీల్దార్ సరిత రాణి ఆర్ఐ రాజు ,ఏఈ ఉపేందర్ మండల్ సర్వేర్లు బ్రాహ్మయ,నరసింహులు, రెవెన్యూ సిబ్బంది, కాంట్రాక్టర్ సునీల్ రైతులు పాల్గొన్నారు

360 కిలోల బెల్లం పట్టివేత

నవతెలంగాణ-నారాయణపేట

మండల పరిధిలోని ఊటకుంట తండాలో శనివారం ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ పోలీసులు పోలీస్ అధికా రులు దాడులు నిర్వహించారు. ఊట కుంట తండాలో 360 కిలోల బెల్లం, 20 కిలోల నవ సాగరం, 2 లీ.నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.అక్రమంగా నాటు సారా తయారు చేయ డానికి నిల్వ ఉంచిన బెల్లం పానకమును పారబోసినట్లు తెలిపారు. మెగావత్ కిస్త్యా నాయక్‌ను అరెస్టు చేసి కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్ ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.

28న కలెక్టర్ కార్యాలయం ముట్టడి

ధరూర్ : క్రాస్ గేట్లు లీకేజీలను మరమ్మతులను పూర్తిచేయాలని తెలంగాణ రైతంగ సమితి నాయకులు తెలిపారు.ఈ నేల 28న కలెక్టర్ కార్యాలయం దగ్గర నిరసన చేయనున్నట్టు పెర్కొన్నారు.ధరూరు మండ లంలో రైతు సమస్యల పైన కరపత్రం విడుదల చేశారు. గద్వాల జిల్లా ప్రధాన ప్రాజెక్టు జూరాల ప్రాజెక్టు పూడికతీత లో భాగంగా కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రాజెక్టుల పూడిక గురించి విధివిధానాల గురించి కమిటీ వేసి పూడిక తీయాలని ప్రభుత్వము నిర్ణయించిందన్నారు. కాబట్టి శుభ పరిణామము జూరాల ప్రాజెక్టులో నాలుగు టీఎంసీల బురద పుడూకుపోయి ఉన్నది, సెంట ర్లు క్రాస్ డ్రాఫ్ లు నీరు లీకేజీ చాలా దెబ్బతిని పోయిందన్నారు. కావున జోగు లాంబ గద్వాల జిల్లా నడిగడ్డలో ఏ ప్రాజెక్టు ఉమ్మడి మహబూబ్ నగర్ కి ప్రధా నమైన ప్రాజెక్టు దీన్ని దృష్టిలో పెట్టుకొని క్రాస్ గేట్లు లీకేజీలను మరమ్మతులను పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి గోపాల్,జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, మండల నాయకులు రాజన్న లక్ష్మన్న బొడ్డన్న ,గోకరన్న ,అయ్యన్న, కర్రెన్న, గోవింద రాముడు తదితరులు, పాల్గొన్నారు

సీఎం సహాయనిధి చెక్కులందజేత



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం గద్వాల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారికి సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూ రైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. గద్వాల మండలానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు రూ.10,23,500 మంజూరైనది ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్, రమేష్ నాయుడు, మాజీ ఎంపీపీలు ప్రతాప్ గౌడ్, రాజారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, సింగిల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి,నాయకులు చక్రధర్ రావు,రాధాకృష్ణారెడ్డి, అశోక్ రెడ్డి, నరసింహారెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి నరేందర్ రెడ్డి , నీలేశ్వర్ రెడ్డి, సత్యనారాయణ, జగదీశ్వర్ రెడ్డి, వెంటన్న గౌడ్, గోపాల్ రెడ్డి, రాజారెడ్డి , నర్సింహులు , సత్యం రెడ్డి మన్యం, వెంకట్ రెడ్డి, శివారెడ్డి, సూరి, శ్రీకాంత్, రామేశ్వర్ రెడ్డి, పూడూరు చిన్నయ్య,నాగన్న, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టులను కలెక్టర్ పరిశీలన

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జూరాల ప్రాజెక్టుతో పాటు గూడెందొడ్డి రిజర్వాయర్, గట్టు లిఫ్ట్ ఇరిగేషన్, పంప్ హౌస్ లను సంబంధిత ఇరిగేషన్ ఇంజనీర్లతో కలిసి పరిశీలించారు. ఈసంద ర్భంగా రిజర్వాయర్లలో నీటి సామర్థ్యం ఎంత ఉంటుం దన్నారు.నీటిని విడుదల చేయు విధానం, ఖరీఫ్ రబీ సీజన్ కు ఆయకట్టుకు నేటి విడుదల చేసే విధానం తదితర వివరాలను ఇంజనీర్లతో కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఇంజనీర్లు జిల్లా కలెక్టరుకు వివరిస్తూ జూరాల ప్రాజెక్టు పూర్తి నేటి సామర్థ్యం 9.658 టీఎంసీలు కాగా, ప్రస్తుతం నీటి నిలువ 9.481 టీఎంసీ గలదని తెలిపారు. అలమట్టి నారాయణపూర్ డ్యామ్ ల నుండి నీటి విడుదల తర్వాత , ఉన్నత స్థాయి అధికారుల అనుమతితో నీటిని కిందికి విడుదల చేయడం జరుగుతుంన్నారు. ప్రస్తుతం 10 గేట్లను తెరిచి 41 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుందని, అలాగే పవర్ జనరేషన్ కోసం37 వేలక్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నెట్టంపాడుకు లిఫ్ట్ చేస్తున్న కెనాల్ ను కలెక్టర్ పరి శీలించారు.గూడెందొడ్డి రిజర్వాయర్‌ను పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకు న్నారు. ఈ రిజర్వాయర్ కింద 6 వేల ఎకరాలకు ఆయకట్టు ఉందన్నారు. 1.190 టిఎంసి సామర్థ్యం గల రిజర్వాయర్ ద్వారా దిగువ ఆయకట్టుకు నీటిని విడుదల చేయడం జరుగు తుందన్నారు.ఈ ప్రాజెక్టు సామర్థ్యం 1.190 టిఎం సిల నుండి 10 టీఎంసీల వరకు నీటి సామర్థ్యాన్ని పెంచా లను కుంటే దాదాపుగా 300 ఎకరాల అవసరం ఉంటు ందన్నారు.ఎందుకు వేల కోట్ల నిధులు అవసరం పడు తుందని ఇంజనీర్లు కలెక్టర్ కు తెలిపారు. ఈ సంద ర్భంగా స్టేజ్ - 1, స్టేజ్ - 2 పంప్ హౌస్ లను కలెక్టర్ పరిశీలి ంచారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఇరిగేషన్ ఇంజనీర్లు ఈ ఈ రహీముద్దీన్, డ్యామ్ ఈ ఈ జుబేర్, డి ఈ ప్రవీణ్ కుమార్ఇతర ఇరిగేషన్ అధికారులు, ఏఈ లు పాల్గొన్నారు.



ఇదేమి స్వచ్ఛతనం పచ్చదనం...?

నవ తెలంగాణ - ఊట్కూర్

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలో(ఇటీవల) ఈనెల5 నుండి 9 తేదీ వరకు చేపట్టిన స్వచ్ఛ తనం పచ్చదనం కార్యక్రమం అనుకున్న స్థాయిలో జరగ లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. స్వచ్ఛతనం పచ్చ దనం కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో ఖాళీ స్థలాల లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించడం రోడ్డుపై నీరు నిలువ ఉండకుండా చూడడం దోమల వ్యాప్తి చెందకుండా తగులు చర్యలు తీసుకోవడం తదితర పనులు చేపట్టాల్సి ఉండాల్సింది క్షేత్రస్థాయిలో దీనికి భిన్నంగా ఉందని మండల ప్రజలు పేర్కొంటున్నారు మండల పరిధిలోని చిన్న పొర్ల గ్రామంలో పశు వైద్యశాల సమీపంలో రోడ్డు పక్కన మురికి గుంత ఏర్పడి దుర్వాసన విజంబిస్తుందని గ్రామస్తులు తెలిపారు. దోమలు ఎక్కువై రాత్రి సమయంలో నిద్ర కరువైపోయిందని గ్రామస్తులు పేర్కొంటున్నారు అలాగే పశువుల ఆస్పత్రి ముందు కొద్దిగా దూరంలో సీసీ రోడ్డు పక్కన వర్షం వస్తే చాలు మట్టి రోడ్డు పై వర్షపు నీరు నిల్వ ఉండి చిత్తడిగా మరి బాటసారులకు ద్విచక్ర వాహన దారులకు రాకపోకలకు అంతరంగ ఏర్పడిందని పేర్కొంటున్నారు. దీని బట్టి చూస్తే గ్రామంలో స్వచ్ఛతనం



పచ్చదనం కార్యక్రమం తూతూ మాత్రం సాగిందన్న విమర్శలు వస్తున్నాయి. మురికి గుంత మారిన విషయం గురించి సంబంధిత అధికారులకు చెప్పినా పట్టించు కోవటం లేదన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు

న్యాయ సేవా సంస్థ చట్టాలపై అవగాహన



నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీలో శనివారం లీగల్ సర్వీసెస్ అథారిటీల ద్వారా విపత్తు బాధితులపై పారాలీగల్ వాలంటీర్ హాజమ్మ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పారా లీగల్ వాలంటీర్స్ హాజమ్మ నారాయణ, శారదా,సుకన్య రూపిక హాజరై మాట్లాడుతూ విపత్తు బాధితులు అంటే వరదలు, కరువు, అగ్నిప్రమాదం, భూకంపం, మానవ నిర్మిత ఉపకరణాల వైఫల్యం వల్ల సంభవించే సాంకేతిక లేదా పర్యావరణ విపత్తు - అణు లేదా రసాయన ప్రమాదాలు లేదా అసాధారణ సహాయ అవసరాల కారణంగా ఆహారం లేదా ఇతర సహాయం అవసరమైన వ్యక్తులు సాయం ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు సంబంధిత బాధితులకు ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్స్ మరియు సహాయం, అలుపెరుగని కృషి అందుకోవలసిన తగిన పద్ధతుల గురించి తెలియజేశారు. విపత్తులో, మరణం లేదా శారీరక గాయం యొక్క ప్రమాదాన్ని ఎదుర్కొంటారు. మీరు మీ ఇల్లు, ఆస్తులు లేదా సంఘాన్ని కూడా కోల్పోవచ్చు, ఇటువంటి ఒత్తిళ్లు మిమ్మల్ని మానసిక మరియు శారీరక ఆరోగ్య సమస్యలకు గురి చేస్తాయి. విపత్తు తర్వాత ఒత్తిడి ప్రతిచర్యలు ఏ రకమైన గాయం తర్వాత కనిపించే సాధారణ ప్రతిచర్యల వలె కనిపిస్తాయి. ఈ విపత్తుకు సంబంధిచిన తగిన న్యాయం తగిన చట్టాలు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ న్యాయ సంస్థలో న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి అమలు వంటివి, న్యాయ సేవా సంస్థ చట్టాలపై అవ గాహన పారాలీగల్ వాలంటీర్స్ అవగాహన కల్పిం చారు.కార్యక్రమంలో పారాలీగల్ వాలంటీర్స్ హాజమ్మ నారాయణ, శారదా, సుకన్య, రూపిక, ఆషా కార్యకర్తలు, ఏంజిఓ సంస్థ సిబ్బంది, గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

అలిమ్కో ఆధ్వర్యంలో ఉపకరణాల గుర్తింపు శిబిరం



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లాలో జిల్లా విద్యాశాఖ భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ అలిమ్కో ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల గుర్తింపు శిబిరం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గ్రౌండ్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విలీన విద్య కోఆర్డినేటర్ రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో సమానంగా అన్ని రంగాల్లో ప్రత్యేక విద్యార్థులు రాణించాలని ప్రభుత్వం వీరందరికీ అవసరమైన ఉపకరణా లు అందిస్తుందని అన్నారు. వీటిని వినియోగించుకొని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు జీవితంలో వాళ్ళు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని కోరారు. నారాయణ పేట మండల నోడల్ అధికారి బాలాజీ మాట్లాడుతూ ప్రభుత్వము దివ్యాంగులకు ఎన్నో రకాల రాయితీలు కల్పించిందని వాటిని వినియోగించుకుని జీవితంలో ఎదగాలని సూచించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ మాట్లా డుతూ దివ్యాంగులను ఎల్లవేళలా జాగ్రత్తగా కాపాడు కోవాలని సూచించారు. ఈ శిబిరానికి జిల్లాలోని 13 మండ లాల నుండి వచ్చిన 3 నుంచి 18 సంవత్సరాల దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన ఉపకారణాలను నిర్ధారణ చేశారు. ఈ శిబిరంలో మొత్తం 85 మంది ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఉపకరణాల అవసరమని గుర్తించారు. కార్యక్రమంలో ఐఆర్పీ లు అలిమ్కొ వరుణ్, అవినాష్, మోహన్, వికాస్ దివ్యాంగుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు చూసుకోవాల్సిన బాధ్యత కొడుకులదే

- ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ గంట కవితా దేవి

నవతెలంగాణ-గట్టు

ప్రతి వ్యక్తి విద్యాపం తప్పనిసరి ఆ దశలో వచ్చిన వారికి సంరక్షణకులుగా కంటే రెప్పలాగా చూసుకోవాలని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ జిల్లా న్యాయ సేవ అధికారి సమస్త కార్యదర్శి గంట కవితా దేవి అన్నారు గట్టు మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో సమావేశం నిర్వహించారు. న్యాయ సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీకు ఏమైనా సమస్యలు వచ్చిన లేదా మీ పిల్లలు మీ బాబు గారు చూసుకోలేకపోయినా మరియు మీ యొక్క బహుమనంగా ఇచ్చిన ఆస్తిని లేదా బలవంతంగా తీసుకున్న ఎడల మీరు మీ సమీపంలో ఉన్న ఆర్డీవో ,ఎమ్మార్వో ,ఆఫీసులకు సమర్పించి మీ యొక్క సమస్యలను ఒక్క తెల్ల కాగితంపై రాసిచ్చిన వారు తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు.కొందరు తమ తల్లిదండ్రులను దూర ప్రాంతాలలో వదిలేస్తున్నారు .అలాంటి సమస్యలు మా దృష్టికి తెచ్చిన ఎడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు కార్యక్రమంలోని గట్టు ఎస్సై కేటి మల్లేష్ గ్రామ ప్రజలు డిఎల్ఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





నవ తెలంగాణ - ఇటిక్యాల

మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలోని శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ హై స్కూల్,లో పాఠశాల కరెస్పాండెంట్ గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు, చిన్ని కృష్ణ, గోపిక వేషధారణలో, చూడ ముచ్చటగా కనిపించారు. గోపికలు కృష్ణులు కలిసి నృత్యాలు ప్రదర్శించడంఉట్టి కొట్టడం గోపికలు కృష్ణులు కలిసి ఉయ్యాలలు ఊగటం చేశారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ మాట్లాడుతూ... శ్రీకృష్ణ జన్మాష్టమి అంటే ఏమిటి అంటే శ్రీకృష్ణ జన్మించిన అష్టమి రోజున జన్మించినందుకు గాను ప్రతి సంవత్సరం అష్టమి రోజున శ్రీకృష్ణ అష్టమి జరుపుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీ వీర శ్రీనివాస్‌రెడ్డి, కరస్పాండెంట్ మధులిక రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు సంధ్య శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ ప్రసన్న ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మరికల్ :మరికల్ మండల కేంద్రంలోని శనివారము ప్రైవేట్ పాఠశాలైన పీస్ఏంజెల్, హై స్కూల్, నోబుల్ టాలెంట్, ప్రతిభ హై స్కూల్, శ్రీ భారతి హై స్కూల్, శ్రీవాణి విద్య మందిర్, రిషి హై స్కూల్, తదితర పాఠశాలల యందు శనివారం కృష్ణాష్టమి ఘనంగా నిర్వహించారు. విద్యార్ధిని విద్యార్థులకు, గోపికల అలంకరణ శ్రీకృష్ణుని వేషాధరణ చక్కగా అలంకరించి జున్నుపాల ముంతలను చేతికి చక్కటి ప్రదర్శనలు చేయించారు. ఈ వేషధరణలో విద్యార్థులు చాలా చక్కగా ముస్తాబై ఆనందంగా ఈ వేడుకలను నిర్వహించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు, పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో జర్నలిస్టులకు రక్షణ ఏదీ

- మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల, హనుమంతు నాయుడు
- ముఖ్యమంత్రి పుట్టిన ఊళ్లో మహిళా జర్నలిస్ట్ లను కొట్టి, అసభ్యంగా ప్రవర్తిస్తారా?
- వందశాతం రుణమాఫీ నిజమైతే...అంత భయమెందుకు?
- మహిళ జర్నలిస్ట్ లపై దాడి చేసిన వాళ్లపై కేసులు పెట్టి అరెస్ట్ చేయాలని డిమాండ్



నవతెలంగాణ - గట్టు

ఇందిరమ్మ పాలనగా ఫోజులు కొట్టే రేవంత్ రెడ్డి... మీ పాలనలో మహిళా జర్నలిస్టులకే రక్షణ ఏదని మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల, హనుమంతు నాయుడు అన్నారు. మహిళా జర్నలిస్ట్ లపై దాడి ఘటనను తీవ్రంగా ఖండించిన మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల, హనుమంతు నాయుడు గట్టు రైతు రుణమాఫీ అసలు వాస్తవాలను ప్రజలకు చూపించేందుకు సీఎం సొంత ఊరు కొండారెడ్డిపల్లికి వెళ్లిన మహిళా జర్నలిస్టులు సరితా, విజయారెడ్డిపై సీఎం అనుచరులు దాడి చేయటాన్ని బాసు శ్యామల,హనుమంతు నాయుడు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆమె ఓ ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా బాసు శ్యామల మాట్లాడుతూ.విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్ట్ లపై దాడి చేయటం హేయమైన చర్య అని మండిపడ్డారు. ఇందిరమ్మ పాలనగా ఫోజులు కొట్టే రేవంత్ రెడ్డి...మీ పాలనలో మహిళా జర్నలిస్టులకే రక్షణ లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. 'ఇద్దరు మహిళ జర్నలిస్ట్ లు ఏం తప్పు చేశారు.కొండారెడ్డి పల్లెలలో రైతులకు రుణమాఫీ జరిగిందా అని తెలుసుకోవటానికి వెళితే...కాంగ్రెస్ గుండాలు దాడి చేయటమేమిటనీ ప్రశ్నించారు. ఆడపిల్లలని కూడా చూడకుండా బురదలో నూకేసి, కొట్టి, అసభ్యంగా ప్రవర్తించి వాళ్లకు అవమానం చేయటం ఎంత హేయమని అని అన్నారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే...రుణమాఫీ వంద శాతం చేసింది నిజమైతే ఎందుకు భయం ఎందుకు నువ్వు పుట్టిన ఇంటి ముందట ఇద్దరు ఆడబిడ్డలకు అవమానం చేశావని ప్రశ్నించారు. మహిళా జర్నలిస్టులపై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపైన వెంటనే కేసులు నమోదు చేసి వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మహిళా కమిషన్ కూడా ఈ దాడిపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఓటు హక్కుపై అవగహన

- వినియోగించుకున్న విద్యార్థులు ఆనందోత్స వంలో అభ్యర్థులు

నవ తెలంగాణ - ఇటిక్యాల



మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ నందు మాక్ పార్లమెంటరీ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మాకు పార్లమెంటరీ విధానం ద్వారా విద్యార్థులకు ఓటింగ్ విధానం బ్యాలెట్ పత్రాల ద్వారా మరియు ఎలక్ట్రానిక్ యంత్రాల ద్వారా ఓటు వేసే అవగాహన కలుగుతుందన్నారు. విద్యార్థులకు ఓటు ఎంత విలువైనదో ఈ ఓటింగ్ విధానం ద్వారా తెలుస్తుందన్నారు. .అభ్యర్థులందరూ ప్రతి తరగతి గదికి వెళ్లి మీ అమూల్యమైన ఓటు మేం నిలబడ్డ గుర్తుపై వేసి వేయించి అత్యధిక మెజారిటీతో మమ్మల్ని గెలిపించండి అంటూ ప్రచారంలో పాల్గొన్నారు.ఈ ఎన్నికల్లో బాలికల తరపున ఒకరు , బాలుర తరపున ఒకరు , సాంస్కృతిక కార్యక్రమాల ఉపాధ్యక్షుడిగా, స్పోర్ట్స్ ఉపాధ్యక్షుడిగాఅభ్యర్థులు పోటీ చేయడం జరిగింది.ప్రజాస్వామ్యంలో జరగబోయే ఎన్నికలు ఏ విధ ంగా జరుగుతాయో ఆ విధంగానే మాకు పార్లమెంట్ ఎన్నిక లు జరగడం శుభపరిణామని ఓటు హక్కు అన్నది 18 సంవత్సరాల నిండిన తర్వాతనే వస్తుందని ఈ అవగాహన చాలామందికి తెలియక ఓటు హక్కును వినియోగిం చుకోవడంలేదని చైర్మన్ గోవర్ధన్ రెడ్డి అన్నారు.మనం వేసే ఓటు ద్వారానే సరైన నాయకులను ఎన్నుకొని సమాజాభి వృద్ధికి తోడ్పడచ్చు అని అన్నారు. నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులుగా రాబోయే తరానికి వారసులుగా మారుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ నందిని కేని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని సంతోషంవ్యక్తపరిచారు..

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న...

జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ

మల్దకల్ : మండల కేంద్రంలోని స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ మాసం పురస్కరించుకొని తాటికుంట రాంచంద్రారెడ్డి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ హాజరై ప్రారంభించారు.అంతకుముందు స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, అమరావాయి కృష్ణారెడ్డి, అల్వాల రాజశేఖరరెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,నాగేంద్ర యాదవ్,గోవింద్, రిటైర్డ్ తహసీల్దారు మున్నెప్ప నాయక్,తాటికుంట ఆంజనేయులు, సిక్కిల మల్దకల్, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, కుర్వ శ్రీనివాసులు, డి.ఆర్.శ్రీధర్, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, పరుశరాముడు, చిన్నకిష్టన్న,రవీందర్ రెడ్డి వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.